epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 72 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం

## టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ
## మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి

కర్ణాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సుల లో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం.



- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స
- రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

**బెంగళూరు, డిసెంబర్ 25:** బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యా రు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ

మిగతా 3 లో



# ఆస్పత్రికి వెళ్లి వస్తుండగా..

- వంతెన పైనుంచి పడిన కారు..
- నలుగురు మహిళలు దుర్మరణం

**మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన నలుగురు మృతి చెందారు. చంద్రపూర్ జిల్లాలోని దేవదా తహసీల్‌లోని సోండో గ్రామ శివార్లలోని వంతెన పై నుంచి వాగులోకి కారు దూసుకెళ్లడంతో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ముగ్గురు మహిళలు, ఒక బాలిక అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.**

**కాగజ్‌నగర్, డిసెంబర్ 25:** క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే.. అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురంభీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్

మిగతా 2 లో



## దేశ ప్రగతికి వాజ్‌పేయి
# గట్టి పునాది

- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర... యుగపురుషుడు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

5

# 370 రద్దుతో కాశ్మీర్‌లో రాజ్యాంగం అమలు

- గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు
- లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ


3

ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు.



- కొంతమంది మంత్రులు భూ దందాలతో సంపాదన
- దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం
- సీఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు

# బీజేపీ మరో కీలక నిర్ణయం

నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ

3



# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక
- హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు
- విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు
- పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు



02



# విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

హరీశ్‌రావు ఆగ్రహం

.. వివరాలు 3లో



# ఒడిషాలో ఎన్‌కౌంటర్

- మావోయిస్ట్ కీలక నేత గణేష్ హతం
- మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి

4



## ఆస్పత్రికి వెళ్లి వస్తుండగా..

మొదటి పేజీ తరువాయి

జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, ఆఫ్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.

## కొల్లూరులో జంట హత్యల కలకలం

**హత్య చేసిన వ్యక్తి ఆత్మహత్యాయత్నం**

**సంగారెడ్డి, డిసెంబర్ 25:** సంగారెడ్డి జిల్లాలో జంట హత్యలు కలకలం రేపాయి. ఓ మహిళ ఆమె కొడుకును హత్య చేసిన యువకుడు అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన శివ, మహబూబ్ నగర్ జిల్లా వనపర్తికి చెందిన చంద్రకళ గత కొంతకాలంగా కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జేపీ కాలనీలో లీవ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉంటున్నారు. చంద్రకళకు ఇప్పటికై పెళ్ళై ఒక కుమారుడు ఉన్నాడు. ఏమయ్యిందో తెలియదు కానీ బుధవారం రాత్రి చంద్రకళ, ఆమె కుమారుడు రేవంత్ (14)ను శివ హత్య చేశాడు. అనంతరం తాను గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శివను చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. హత్యలకు గల కారణాలు ఆరా తీస్తున్నారు. శివరాజ్, చంద్రకళ తమను తాము భార్యాభర్తలుగా పరిచేయం చేసుకున్నారని స్థానికులు తెలిపారు. జంట హత్యలతో స్థానిక కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు

**స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు**



**జడ్చర్ల, డిసెంబర్ 25:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్‌లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సైదాపూర్‌లో పరువు హత్య

**కరీంనగర్, డిసెంబర్ 25:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పరువు హత్య కలకలం సృష్టించింది. కేసు వివరాలను హుజూరాబాద్ ఏసీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇటీవల చనిపోయింది. కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లిదండ్రులు ఈనెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఇది పరువు హత్యగా తేల్చారు. బాలిక అదే గ్రామానికి చెందిన ఓ యువకుడిని ప్రేమించడాన్ని ఆమె తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. బలవంతంగా పురుగుల మందు తాగించి, గొంతునులిమి హతమార్చారు. బాలిక తల్లిదండ్రులను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## గ్రేటర్‌లో విలీనాలు.. హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్, డిసెంబర్ 25:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన వివాదంలో తెలంగాణ హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పలు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీన చేయడానికి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటీషన్‌లో ప్రధానంగా తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పిటీషనర్ అభిప్రాయాలు తీసుకోకుండా మరుసటి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన వాదన. దీనిపై ప్రభుత్వం తరఫున కౌంటర్‌ను దాఖలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది.

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి



రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగం, పొగమంచు కారణమని భావిస్తున్నారు. బస్సుతో పాటు కంటెయినర్ లారీకి కూడా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్, కో డ్రైవర్ అందులోంచి దూకి తప్పించుకున్నారు. మరికొందరు ప్రయాణికులు అద్దాలను పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. వారిలో గగన, రక్షిత అనే యువతులు ఉన్నారు. తమ స్నేహితురాలు రష్మి కనిపించడం లేదని వారు కన్నీరుమున్నీరయ్యారు. ప్రయాణికుల్లో కొంతమందికి గాయాలు కావడంతో వారిని సిరా, హిరాయూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రయాణికుల్లో కొందరి పేర్లను అధికారులు గుర్తించారు. ఆ వివరాల ప్రకారం.. బస్సులో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రీతీశ్వరన్, వి బిందు, కె కవిత, అనిరుధ్ బెనర్జీ, అమృత, కల్పన, ప్రజాపతి, ఎం శశికాంత్, విజయ్ భండారీ, నవ్య, అభిషేక్, హెచ్.కిరణ్‌పాల్, ఎం.కీర్తన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.

# ప్రమాద బస్సు వెంటే మరో బస్సు

- **ప్రమాద బస్సును స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగిన బస్సు**
- **తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ స్కూల్ విద్యార్థులు**



**బెంగళూరు, డిసెంబర్ 25:** కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదం నుంచి 40మందికి పైగా స్కూల్ విద్యార్థులు త్రుటిలో తప్పించు కున్నట్లు తాజాగా తెలిసింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులు వెల్లడించారు. టి.దర్శహళ్లి నుంచి దండేలికి వెళ్తున్న ఓ టూర్ బస్సు.. ప్రమాదానికి గురైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు సమాంతరంగా ప్రయాణించింది. ఈ టూర్ బస్సులో 42 మంది విద్యార్థులు ఉన్నారు. ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొనడంతో ఆ ప్రమాద ధాటికి స్కూల్ బస్సు అదుపు తప్పింది. ఈక్రమంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సును వెనక నుంచి ఢీ కొట్టి రోడ్డు పక్కకు జారింది. పిల్లల బస్సుకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఐజీపీ వెల్లడించారు. విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సు డ్రైవర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు తెలిపారు. ఘటనపై బస్సు డ్రైవర్ మాట్లాడుతూ.. 'డివైడర్‌కు మరోవైపున ప్రయాణిస్తున్న లారీ ఒక్కసారిగా తాను వెళ్తున్న రోడ్డు పైకి దూసుకొచ్చింది. లారీ ఢీకొట్టబోతోందని అర్థమై బస్సును కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించా. కానీ అప్పటికే ప్రమాదం జరిగింది. ప్రమాదం ధాటికి మా బస్సు పక్కనే వెళ్తోన్న మరో వాహనాన్ని కూడా తాకింది. అయితే ఆ వాహనం ఏంటో నేను చూడలేకపోయా. అతివేగం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుంది' అని ట్రావెల్స్ బస్సు డ్రైవర్ వివరించారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ-రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. బస్సు డీజిల్ ట్యాంక్‌కు మంటలు అంటుకోవడంతో ప్రమాదం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

- **చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు**
- **మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక**
- **హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు**
- **విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు**
- **పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**







**హైదరాబాద్/విజయవాడ, డిసెంబరు 25:** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన సతీమణి భారతి, తల్లి విజయమ్మతో కలసి పాల్గొన్నారు. మెదక్ చర్చిలో గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చలలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చలలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు



**హైదరాబాద్, డిసెంబర్ 25:** రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్ర భుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపో తే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

**మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం**



**సిద్దిపేట, డిసెంబర్ 25:** అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్దిపేటలో ఆనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్**

**పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం**



**హైదరాబాద్, డిసెంబర్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# నల్గొండ బీజేపీలో విభేదాలు

**సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం**

**పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు**




**నల్గొండ, డిసెంబర్ 25:** నల్గొండ జిల్లాలో బీజేపీలో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే ఆరు నెలల జైలు శిక్ష

**తాగి వాహనాలు నడపరాదని పోలీసుల హెచ్చరిక**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఓఆర్ఆర్‌పైనా తనిఖీలకు సిద్ధమయ్యారు. నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. బుధవారమే 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు. లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

**నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ**

**ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు**

**అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని ప్రకటన**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజాకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై

# పరిపాలనా దక్షత..ఉన్నత విలువలు

**అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత**

**101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి**



**హైదరాబాద్, డిసెంబర్ 25:** దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్పూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# గొంతుకోసి యువకుడి హత్య

**హైదరాబాద్,డిసెంబర్25:** నగర శివార్లలో ఓ యువకుడి దారుణ హత్య కలకలం రేపుతోంది. గుర్తు తెలియని దుండగులు యువకుడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవేలిగూడ వద్ద, మొయినాబాద్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహేష్(26) అనే యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి దారుణంగా హతమార్చారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారితీసిందని తెలుస్తుండగా.. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



సంపాదకీయం

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తాయన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్తాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# 370 రద్దుతో కాశ్మీర్‌లో రాజ్యాంగం అమలు

- గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు
- లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ





**లక్నో, డిసెంబర్ 25:** ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

## ఢాకాలో మరో హిందూ యువకుడి హత్య



**ఢాకా,డిసెంబర్ 25:** బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. హిందూ మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. దీపూ చంద్ర దాస్ ఉదంతం మరవకముందే మరో హిందూ వ్యక్తిని గ్రామస్థులు కొట్టి చంపిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. రాజ్‌బరి జిల్లాలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుందని స్థానిక మీడియా పేర్కొంది. డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ.. గ్రామస్థులు అతడిపై దాడికి పాల్పడినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌బర్ జిల్లా పంగ్సా సర్కిల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అమృత్ మొండల్ (29) అలియాస్ సామ్రాట్‌పై బుధవారం రాత్రి గ్రామస్థులు దాడి చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న సామ్రాట్‌ను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం వేకువజామున 2 గంటల సమయంలో మృతిచెందాడు. సామ్రాట్ అనుచరుల్లో ఒకడైన మొహ్మద్ సెలిమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఒక పిస్టల్, షూటర్ గన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. షేక్ హసీనా దేశం వీడిన తర్వాత సామ్రాట్ కొద్ది రోజులు అజ్ఞాతం గడిపాడని, ఇటీవలే గ్రామానికి తిరిగి చేరుకున్నాడని వెల్లడించారు. దీపూ చంద్రదాస్‌పై దాడి తర్వాత ఓ మైనారిటీ వ్యక్తిపై మూకదాడి జరగడం ఈ ఘటనపై అనుమానాలకు తావిస్తోంది.

# ఆర్మీ సిబ్బందికి సోషల్ మీడియా ఆంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 :** సోషల్ మీడియా యాప్స్ వినియోగంపై సిబ్బందికి ఇండియన్ ఆర్మీ కీలక సూచనలు చేసింది. సోషల్ మీడియా యాప్స్‌లలో ఎలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు తెలుపకూడదని ఆర్మీ స్పష్టం చేసింది. భద్రత, సున్నితమైన సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పర్యవేక్షణ ప్రయోజనాల కోసం మాత్రమే ఇన్‌స్టా, ఎక్స్ యాక్సెస్ ఉంటుందని ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు. యాప్స్‌లో పోస్టింగ్స్, లైక్స్, కామెంట్స్ చేయడంపై పూర్తిగా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. కమ్యూనికేషన్ కోసం సిబ్బంది సురక్షితమైన యాప్స్‌ని వినియోగించాలని ఆర్మీ ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది ఆర్మీ.. జాతీయ భద్రత కోసం ఈ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సిందేనంటూ సిబ్బందిని ఆదేశించింది.

# ఆకలిబాధ తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం

## గొంతు కోసుకున్న వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స

**నెల్లూరు, డిసెంబర్ 25:** సరైన తిండి లేక ఎంతో మంది అల్లాడి పోతున్నారు. పేదరికంలో మగ్గిపోతూ తినడానికి తిండి కూడా దొరక్క బాధపడుతున్న వారు చాలా మందే ఉన్నారు. అన్నం దొరక్క పోతే ఆ ఆకలి బాధ వర్ణనాతీతమనే చెప్పుకోవాలి. ఆకలి బాధతో ఓ వ్యక్తి చేసిన పని తెలిస్తే బాధపడకుండా ఉండలేరు. నెల్లూరు జిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. కనకమహల్ సెంటర్‌లో ఆకలి బాధని భరించలేక ఓ వ్యక్తి కత్తితో గొంతు కోసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధితుడు గుంటూరు జిల్లా వడ్డేశ్వరం వాసి అయిన అమీర్‌వల్లి.. ఉపాధి కోసం మూడు రోజుల క్రితం నెల్లూరు వచ్చాడు. అయితే మూడు రోజు నుంచి కూలీ పనులు దొరక్క పోవడంతో ఇబ్బంది పడ్డాడు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఆకలికి అలమటించి పోయాడు. కూలి పనులు దొరక్కపోవడంతో మనస్థాపానికి గురైన అతడు కఠిన నిర్ణయం తీసుకున్నాడు. ఆకలి బాధతో తన గొంతు తానే కత్తి కోసుకున్నాడు. స్థానికులు ఇచ్చి సమాచారంతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు,రక్తస్రావం అవుతున్న అమిర్ వల్లిని వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం అమీర్‌వల్లికి ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. అయితే ఆకలి బాధతో ఇలాంటి దారుణానికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.



# ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్ట్ కీలక నేత గణేష్ హతం

## మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి

**భువనేశ్వర్, డిసెంబర్ 25:** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేష్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ. 1.10 కోట్ల రివార్డు ఉందని తెలిపారు. హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెల గ్రామం. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బ లగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసా గుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణేష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రి తం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

# తిరుమల కొండకు పోటెత్తిన భక్తులు

## దర్శనానికి 30 గంటల సమయం



**తిరుమల, డిసెంబర్ 25:** తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు జనం భారీగా తరలి వచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద సర్వదర్శనం (ఎస్-ఎస్‌డీ) టోకెన్ల కోసం రద్దీ నెలకొంది. కోటా పూర్తి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం ఒక్కసారిగా ఎగబడటంతో విధుల్లో ఉన్న పోలీసు, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితి అదుపు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. టోకెన్ల కోటా పూర్తయిందని టీటీడీ సిబ్బంది ప్రకటించడంతో.. భక్తులు తిరుమలకు పయనమయ్యారు. మరో వైపు తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీకి కొంత సమయం పడుతోంది. అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరడంతో రద్దీని నియంత్రిస్తున్నారు.

# దేశ ప్రగతికి వాజ్‌పేయి గట్టి పునాది

**అమరావతి :** దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు.




మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్... దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతీ కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్దాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# అమరావతిలో హైకోర్టు భవనం

**రాఫ్ట్ ఫౌండేషన్‌తో కలసి మంత్రినారాయణ శంకుస్థాపన**

**2027 నాటికల్లా ఐకానిక్ భనంగా తీర్చిదిద్దుతాం**



**అమరావతి :** రాజధాని అమరావతిలో హైకోర్టు నూతన భవనాల్ని 2027కల్లా పూర్తి చేస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. హైకోర్టు నిర్మాణ పనులను రాఫ్ట్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి పూజలు చేసిన అనంతరం ప్రారంభించారు. రెండంతస్తుల్లో బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో 7 అంతస్తుల్లో ఐకానిక్ భవనంగా హైకోర్టు నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుందని.. 52 కోర్టు హాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మొత్తం 45 టన్నుల స్టీల్‌ను భవన నిర్మాణానికి వినియోగిస్తున్నట్టు చెప్పారు. హైకోర్టు పనులు ప్రారంభం కావటం రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టమని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అత్యాధునిక, ఆకర్షణీయ, ఐకానిక్ డిజైన్‌తో నిర్మించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ రూపొందించిన డిజైన్ ఆధారంగా ఈ నిర్మాణం కొనసాగనుంది. మొత్తం 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 52 కోర్టు హాల్స్‌తో కూడిన ఈ హైకోర్టు భవనం, రాష్ట్ర న్యాయవ్యవస్థకు కొత్త గుర్తింపుగా నిలవనుంది. అంతస్తుల వారీగా కోర్టులను ఏర్పాటు చేయనున్నారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 2, 4, 6వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు.. 8వ అంతస్తులో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందన్నారు..అమరావతి హైకోర్టు నిర్మాణాన్ని 2027 చివరికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పండుగల అనంతరం కూడా నిర్మాణ పనులు వేగం తగ్గకుండా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు, అమరావతి నిర్మాణంపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. అమరావతి నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. రాజధానిలో మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా తీర్చిదిద్దుతున్నాం. ప్రపంచస్థాయి డిజైన్‌తో ఈరోజు హైకోర్టు పనులు ప్రారంభించాం. ఇది ఏపీ న్యాయవ్యవస్థకు భవిష్యత్తు ల్యాండ్‌మార్క్‌.గా అభివర్ణించారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల కారణంగా అమరావతి పనులు ఆలస్యం అయ్యాయి. ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా పారదర్శకంగా, వేగంగా పనులు కొనసాగుతాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు..

# ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్

## చంద్రబాబుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు

**అమరావతి :** ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్ చంద్రబాబు నాయుడు అంటూ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు కురిపించారు. ఎన్‌డిఎ కన్వీనర్‌గా చంద్రబాబు దార్శనికతను ప్రదర్శించారని అన్నారు. రాజధాని అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. మనందరీ ముఖ్య నేత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణకు సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొనటం ఆనందంగా ఉంది.. హిందీలో అమ్మనీ మా అంటారు కానీ మధ్యప్రదేశ్ లో మాత్రం మామా అంటూ రెండు సార్లు స్మరించుకుంటారని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి గురించి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆయన



ప్రసంగాలు విని ఎప్పటికైనా ఈ నవ యువకుడు దేశ ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ తెలిపారు. పార్టీలు వస్తాయి పోతాయి కానీ దేశం ముఖ్యం, దేశ భక్తి ముఖ్యం అన్న నినాదం అటల్ జీ ది.. దేశ భద్రత విషయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీకి పూర్తి సహకారం వాజ్ పేయి అందించారు.. కానీ, నేను ఇందిరా మనవడు రాహుల్ గాంధీ మాత్రం భద్రత విషయంలో మోడీనీ ప్రశ్నిస్తూ ప్రత్యర్థి దేశాలకు మద్దతు ఇస్తున్నట్లుగా ఉంది.. మొదటిసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న అటల్ జీ తన పదవినీ కాపాడుకునేందుకు రాజకీయ విలువల్ని వదలలేదని శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. అయితే, రెండవ సారి ప్రధానిగా అటల్ జీ అవకాశం దక్కించుకున్న తర్వాత ఆయన చంద్రబాబుతో రాజకీయ సంబంధాలే కాకుండా ఆత్మీయ సంబంధం కలిగి ఉన్నాడని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ జీ– చంద్రబాబు భాగస్వామ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టింది.. నేడు మోడీ– చంద్రబాబు నాయకత్వంలో విభజన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది అన్నారు. చంద్రబాబు ఎన్‌డిఎ కన్వీనర్ గా విజయవంతంగా కూటమినీ నడిపిన రథ సారథి అన్నారు.

# పిన్నెల్లి సోదకులకు 7 వరకు రిమాండ్ పొడిగింపు

## వర్చువల్‌గా విచారించిన న్యాయమూర్తి

**పల్నాడు :** జంట హత్యల కేసులో వైసీపీ నేతలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి జనవరి 7 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ వర్చువల్‌గా విచారించారు. అనంతరం వారి రిమాండ్‌ను పొడిగించారు. 025 మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు నిరాకరించింది. దీనిని సవాల్ చేస్తూ.. వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి ముందస్తు బెయిల్‌పై కోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువైపులా వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయేందుకు సుప్రీం కోర్టు రెండు వారాల గడువు విధించింది. డిసెంబర్ 11న చివరి రోజు కావడంతో.. ఆ రోజు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దాంతో వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ రిమాండ్ నేటితో అంటే డిసెంబర్ 25తో ముగియనుంది. దాంతో వారిని వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. దీంతో మరో 14 రోజుల పాటు వారికి కోర్టు రిమాండ్ విధించింది.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

మొదటి పేజీ తరువాయి

అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో




అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్‌ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి



మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్‌ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చ్‌లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## క్రైస్తవ సోదరీసోదరులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.

● కరుణ, ప్రేమే క్రిస్మస్ సందేశం: వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**వికారాబాద్, డిసెంబర్,25(సమయం న్యూస్) :** క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సోదరీసోదరులకు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శాంతి, కరుణ, ప్రేమ మరియు సహనానికి ప్రతీకగా నిలిచే ఏసుప్రభువు బోధనలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా చర్చిల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం నింపాలని ఆమె ఆకాంక్షించారు.

## "అయ్యప్ప స్వామి నామస్మరణ తో మారుమోగిన పాత తాండూర్ మణికంఠ ఆశ్రమం"

స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**తాండూర్ మున్సిపల్, డిసెంబర్,25(సమయం న్యూస్) :** పాత తాండూర్ లోని శ్రీ వెంకటేశ్వర రామలింగేశ్వర దేవాలయం, మణికంఠ ఆశ్రమం లో అయ్యప్ప మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం,స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి...ఇట్టి మహా పడిపూజ కార్యక్రమం లో గురు స్వాములు సంగమేశ్వర్, శాంతు, శేఖర్, గోవింద్, ప్రభు, వెంకట్, ప్రకాష్,ఫణిందర్, రాము, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,బీదర్ రాజశేఖర్,అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు, భగవాన్,ఉద్దాండాపూర్ విట్టల్,శివానంద్ మడపతి, అగ్గనూర్ సంకేత్,సిద్ధా అయ్యా మరియు పాల్గొన్నారు...

## క్రీస్తు ప్రవచనాలు ఆచరణీయం : పట్నం మహేందర్ రెడ్డి



**తాండూర్, మున్సిపల్, డిసెంబర్,25(సమయం న్యూస్) :** క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లోని రాజీవ్ నగర్ కాలనీలోని నజరేతు చర్చిలో అశోక్ పాస్టర్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద వృద్ధులకు దుస్తులు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పాస్టర్ అశోక్ తదితరులకు తినిపించారు. బైబిల్ లోని జీసస్ ప్రవచనాలైనా శాంతి, ప్రేమ, సహనం, పరోపకారం లాంటి మార్గం ఆచరినీయమని అన్నారు. ప్రతీ ఒక్కరు సోదర భావంతో మేలగాలని, పరమత సహనం అలవరచుకోవాలని అన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజ లో పాల్గొన్న వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 25 :** గజ్వేల్ పట్టణంలో దివ్య పదునెట్టంబడి మహా మండల పడి మహోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల దుర్గాప్రసాద్, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, అత్తిలి శ్రీనివాస్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రన్, పట్టణ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేష్, యూత్ అధ్యక్షుడు స్వామి చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ఘన ప్రారంభోత్సవం

● దత్తోపంత్ తేంగ్డీ భవన్‌ను ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హెూసబాలే



**హైదరాబాద్, డిసెంబర్ 25:**భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం "దత్తోపంత్ తేంగ్డీ భవన్" ను ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ మాననీయ శ్రీ దత్తాత్రేయ హెూసబాలే గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కల్యాణ మండపంలో కార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ బి.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సభలో ఆర్ఎస్ఎస్ కార్యకారిణి సభ్యులు శ్రీ బాగయ్య గారు, బి.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షులు శ్రీమతి హిరణ్మయి పాండ్యా గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర హింతే గారు, ఉపాధ్యక్షులు సుంకరి మల్లేశం గారు, సంఘటన కార్యదర్శి బి. సురేంద్రన్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామ్ రెడ్డి గారు, పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కే. లక్ష్మారెడ్డి గారు, జాతీయ నాయకులు సురేంద్ర పాండే, దినేష్ మిశ్రా, సాజీ నారాయణ్, రవిశంకర్ అల్లూరి, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం అంటే కార్యానికి ఆలయం: దత్తాత్రేయ హెూసబాలేముఖ్య అతిథిగా హాజరైన దత్తాత్రేయ హెూసబాలే గారు మాట్లాడుతూ, తెలంగాణలోని బి.ఎం.ఎస్ కార్యకర్తల నిరంతర శ్రమ, త్యాగం, కృషి ఫలితంగానే నూతన కార్యాలయం సాకారమైందని అభినందించారు. "కార్యాలయం అంటే కార్యానికి ఆలయం. దేశహితం, కర్మగారహితం, కార్మికహితం అనే సిద్ధాంతాల ప్రకార బి.ఎం.ఎస్ పనిచేస్తోంది. ఇది కేవలం సంఘం కాదు – దేశ సంక్షేమానికి అంకితమైన ఉద్యమం" అని తెలిపారు. బి.ఎం.ఎస్ లో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములని, సంస్థ సిద్ధాంతం ప్రపంచ కార్మిక లోకం కూడా స్వీకరించిందని ఆయన పేర్కొన్నారు. బి.ఎం.ఎస్ సంస్థాపకులు దత్తోపంత్ తేంగ్డీ గారు రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘం ఉండాలనే ఆలోచనను ప్రతిపాదించారని గుర్తు చేశారు. యాజమాన్యం – కార్మికులు ఒకే కుటుంబంగా భావించి పని చేయాలన్న భావనను ప్రపంచానికి పరిచయం చేశారని వివరించారు.

ఇటుకలతో కాదుత్యాగంతో నిర్మితమైన భవనం

"బి.ఎం.ఎస్ భవనం ఇటుకలు, సిమెంటుతో కాదు %–% కార్యకర్తల శ్రమ, బుద్ధి, త్యాగం, ఆలోచనలతో



నిర్మితమైంది. కార్యక్షేత్రంలో కార్యం విస్తరించాలంటే కార్యాలయం ఒక కేంద్రంగా మారాలి. స్వదేశీ, ఆర్థిక స్వావలంబన, పర్యావరణ పరిరక్షణ బి.ఎం.ఎస్ ఉద్యమంలో విడదీయరాని భాగాలు" అని హెూసబాలే గారు అన్నారు. ఈ రోజు అటల్ బిహారీ వాజ్‌పేయి గారు, స్వాతంత్ర సమరయోధుడు మదన్ మోహన్ మాలవియా గారి జయంతి సందర్భంగా, వారి స్వదేశీ ఆలోచనలు, సాదాసీదా జీవన విధానం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. దత్తోపంత్ తేంగ్డీ గారి పేరును కార్యాలయానికి పెట్టడం సముచితమని, ఆయన జీవితమంతా కార్మిక సంక్షేమానికి అంకితం చేశారని కొనియాడారు. "భవనం ఎన్ని అంతస్తులు ఉందన్నది ముఖ్యం కాదు. మన హృదయం మన సంస్థ కోసం ఎంత విశాలంగా ఉందన్నదే ముఖ్యము. త్యాగం, తపస్సు, బలిదానం అనే బి.ఎం.ఎస్ నినాదాన్ని ప్రతి కార్యకర్త ఆచరించాలి" అని పిలుపునిచ్చారు.

**ముందుగా కార్యాలయ భవన ప్రారంభం**

ఈ కార్యక్రమానికి ముందు ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని జవహర్ నగర్, సైట్ నెంబర్%–%9లో విశ్వకర్మ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన బి.ఎం.ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ భవనాన్ని దత్తాత్రేయ హెూసబాలే గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షులు హిరణ్మయి పాండ్యా గారు, ప్రధాన కార్యదర్శి రవీంద్ర హింతే గారు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి గారు, బండి సంజయ్ గారు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు పాల్గొన్నారు. ఈ ఘన కార్యక్రమంతో తెలంగాణలో బి.ఎం.ఎస్ ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్థలాలు చూపించారు..పట్టాలు ఇచ్చారు.

- ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యాయి
- ఇంటి నెంబర్లుమాత్రం కేటాయించడం లేదు
- డబ్బులు డిమాండ్ చేస్తున్నారు
- తుమ్మల యుగంధర్ తో బాధితుల గోడు



**ఖమ్మం , డిసెంబర్ 25 : ( సమయం న్యూస్ ):** మాకు స్థలాలు చూపించారు....పట్టాలు ఇచ్చారు.... ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు, డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కాలని బాధితులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు , యువ నేత తుమ్మల యుగంధర్ ను కలిసి, తమ గోడు వెల బుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీరనారి మహిళల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ 2004 , 2009 లో పువ్వాడ ఉదయ్ కాలని లో పేదలకు ,ప్రభుత్వ భూమిగా గుర్తించి192 సర్వే లోఇళ్ల స్థలాలు వాటితో పాటు పట్టాలు కూడా కేటాయించారని తెలిపారు. 58 జీవో కింద క్రమ బద్దకరించారని , ఈ నిరుపేద లు ఇళ్ళు నిర్మించు కోవడం తో పాటు నివసించడం ప్రారంభించారనితెలిపారు. ఈనేపథ్యం లో ఇంటినెంబర్ల కు గాను పలు దఫాలు గా పంచాయితీ కార్య దర్శి కి దరఖాస్తులు చేసు కొన్నా ఫలితం కన్పించ లేదు. కార్య దర్శి డబ్బులు డిమాండ్ చేయడం , నిరుపేదల దగ్గర డబ్బులు లేకపోవడం మూలాన ఇప్పటి వరకూ ఇంటినెంబరు రాలేదని వివరించారు. పేదలము మేమూ డబ్బులు చెల్లించ లేము అని చెప్పినా, వినకుండా ఇప్పటి వరకూ ఇంటి నెంబర్లు కేటాయించ లేదని చెప్పారు. ఖమ్మం నగరం లో నివాసం ఉంటున్న రత్న కుమారి అనే మహిళ పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో సర్పంచ్, కార్య దర్శి అండ దండలతో192 సర్వే నెంబర్ లోగల ప్రభుత్వానికి చెందిన 300 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నదని భూక్యా ఉపేంద్ర బాయి ఆరోపించారు. పైగా ఆ ఖాళి స్థలానికి ( ఎటు వంటి నిర్మాణం జరుగక పోయిన ) ఇంటి నెంబర్ 4బి 155 ను ( ఆసెస్ మెంట్ నెంబర్ 601 )ఈసంవత్సరం ( 2025 ) సెప్టెంబర్ 4 వ తేదీన మంజూరు చేశారని విమర్శించారు. కావునా దయతలచి ఈ విషయం లో తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. సదరు మహిళ ఈ నిరుపేద లబ్ధిదారులకు ఈ స్థలం తనదేనంటూ నోటీసులు పంపుతూ భ్రాంతులకు గురి చేస్తుందనిఆవేదన వ్యక్తం చేశారు. ఈమెపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా సర్పంచ్, కార్య దర్శి ల పైచర్యలు తీసుకొనే అంశంలో ప్రభుత్వం కు నివే దించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కబ్జా అయినఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకునేలా చూడాలని , అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాధితులు జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలివేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.ఐపీఎస్
- ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం



**నారాయణపేట, డిసెంబర్,25(సమయం న్యూస్) :** డిసెంబర్ 31,2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం – విచట్టపరమైన చర్యలునూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు – యువత, తల్లిదండ్రులకు సూచనలుజిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరఫున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ప్రజల సంక్షేమమే సిజిఆర్ ట్రస్ట్ లక్ష్యం

- సొంత నిధులతో రెండు నీటి బోర్ల ఏర్పాటు
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, డిసెంబర్ 25(సమయం న్యూస్):** ప్రజల సంక్షేమమే సిజిఆర్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ స్మశానవాటికతో పాటు ఎస్సీ స్మశానవాటికలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో రెండు నీటి బోర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం ఈ బోర్లకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మశానవాటికలకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేదల అవసరాలు, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సిజిఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, హుస్సేన్, దేవేందర్ రెడ్డి, మల్లారెడ్డి, శంకర్ పంతులు, కిరణ్ కుమార్ శర్మ, మొగులయ్య, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, పాల సత్తయ్య, బొడ్డు కృష్ణ, మ్యకల యాదగిరి, బాల్ శెట్టి, వెంకటేష్, రవీందర్, వినోద్, సతీష్, సత్తయ్యతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వేల సంవత్సరాలుగా బహుజనులను మనుషులుగా గుర్తించని మనస్మృతి

- విద్యా, ఉపాధి సౌకర్యాలు అందరికీ చేరాలి
- సామాజిక ప్రజా సంఘాల నాయకులు
- మనస్మృతి గ్రంథాల దహనం



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 25 :** వేల సంవత్స రాలుగా బహుజనులందరినీ సమాజం మనుషులుగా గుర్తించలేదని కేవలం కొన్ని కులాలు మాత్రమే విద్యకు, సౌకర్యాలు అనుభవించాయని దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు నాయకులు మైస రాములు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 సంవత్సరంలో డిసెంబర్ 25 రోజున మనస్మృతి గ్రంథాన్ని తగలబెట్టారని సమాజంలో వివక్ష అనిచివేత లకు మనస్మృతి గ్రంథమే కారణమని తెలిపారని అన్నారు. ఆనాడు ప్రజలపై చట్టం లాగా రుద్ది బలవం తంగా క్రింది కులాలన్నింటినీ విద్యా ఉపాధికి దూరం చేసి ఉన్నత కులాలకు బానిసలుగా మార్చారని అన్నారు. కొన్ని వేల సంవత్సరాలుగా అమలు చేయడంతో కట్టుబాట్లు సాంప్రదాయాలు పేరుతో క్రింది కులాలను హింసించడం జరిగిందని అన్నారు. నేటికీ అంటరానితనం వివక్షత అనిచివేత కొనసాగుతున్నాయని అన్నారు. కేవలం బ్రాహ్మణులకు, వైశ్యులకు, క్షత్రియులకు మాత్రమే సంపదలు, ఆస్తులు, విజ్ఞానం ఉండాలని ఇతర బహుజనులకు కులాల వారికి, మహిళలకు ఆస్తులు సంపద విజ్ఞానం ఉండకూడదని మనుధర్మ శాస్త్రం తెలుపుతుందని అన్నారు పురుషులకు మహిళలు బానిసలాగా సేవ చేసుకుంటూ మాత్రమే ఉండాలని మనస్మృతి గ్రంథం తెలుపుతుందని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అటువంటి పాలన అమలు చేయాలని చట్టాల్లో మార్పులు చేసుకుంటూ వస్తుందని అన్నారు, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలను వివక్షగా పాటించే సనాతన, మనుధర్మాలను వ్యతిరేకించాలని అంటరానితనం వివక్షత కు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘం సంఘం నాయకులు అటుకూరి రాములు, స్వామి, పంబాల ఎల్లయ్య కృష్ణ మాల మహానాడు యువజన రాష్ట్ర అధ్యక్షులు నీరుడి స్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్ ప్రవీణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా చర్యలు కలెక్టర్

- నిరంతర తనిఖీలతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు
- శంకరంపేట ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలనలో కలెక్టర్ వెల్లడి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ డిసెంబర్25( సమయం న్యూస్).:** ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిరంతర తనిఖీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం కలెక్టర్ శంకరంపేట ఆర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలను మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనం పెంచడం ఈ సందర్శనల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు







# బస్ బోల్తా పడిన సంఘటనలో గాయాల పాలైన విద్యార్థులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**బాలానగర్ డిసెంబర్25( సమయం న్యూస్) :** బాలానగర్ మండలం కేతి రెడ్డి పల్లి పెట్రోల్ పంపు వద్దవద్ద జరిగిన బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయాల పాలైన షాద్ నగర్ బుగ్గా రెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరామర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడి వారికి చికిత్స అందించాలని కోరారు. మహబూబ్ నగర్అదనపు కలెక్టర్ రెవెన్యూ మధు-సూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,ఆర్.టి.ఓ రఘు లు దగ్గరుండి పర్యవేక్షించారు విద్యార్థినిలకు షాద్ నగర్ పట్టణంలో గల బుగ్గారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందించి వారికి భోజనం చేయించి పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించి వారిని పంపించడం జరిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డాక్టర్లతో నిర్ధారించుకున్న తర్వాత వారిని వారి స్వస్థలాలకు పంపించినట్లు రెవెన్యూ అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఆర్.టి.ఓ రఘు వారికి వాహనం ఏర్పాటు చేసి పంపించారుబాలానగర్ మండలం లోనిమండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సర్ోకంపెనీ సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంఠ ప్రైవేటు కళాశాల విద్యార్థులు, అదే గ్రామానికి చెందిన రిషి హై స్కూల్ బస్సులో హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో డ్రైవర్ అదుపు తప్పడంతో బస్సు రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో మొత్తం 47 మంది విద్యార్థులు ఉండగా, పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్వల్పంగా గాయపడిన 6 గురు విద్యార్థులను వెంటనే షాద్ నగర్ బుగ్గారెడ్డి తరలించి చికిత్స అందించారు.

# కరుణామయుడు ఏసుక్రీస్తు

**- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, డిసెంబర్ 25(సమయం న్యూస్):** కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్, పెంతెకోస్తూ చర్చిలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, షకీల్, ఆయా చర్చిల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలి.

- శాంతి, సామరస్యానికి ప్రతిరూపం యేసు ప్రభువు..
- తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూర్ మండలం, డిసెంబర్,25(సమయం న్యూస్) :** క్రిస్మస్ పండుగ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని మిరాకిల్ గొస్పెల్ చర్చ్, నజారేత్ ప్రేయర్ హాల్, మెతొడిస్ట్ చర్చ్,వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభువు ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శాంతి, సామ-రస్యానికి ప్రతిరూపం యేసు ప్రభువు అని ఆయన పేర్కొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సంపూర్ణ సహకారం

**- స్వంత నిధులతో జెర్సీల పంపిణీ**



**పటాన్ చెరు, డిసెంబర్ 25(సమయం న్యూస్):** క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న 72వ సీనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న సంగారెడ్డి జిల్లా పురుషులు, మహిళల జట్లకు ఆయన స్వంత నిధులతో రూ.30 వేల విలువైన జెర్సీలను అందజేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే జనవరిలో జాతీయస్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరు ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. పటాన్ చెరు పట్టణాన్ని క్రీడలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# సోషల్ మీడియా యాప్స్ వినియోగంపై సిబ్బందికి ఆర్మీ మార్గదర్శకాలు.

**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా యాప్స్ వినియోగంపై సిబ్బంది ఇండియన్ ఆర్మీ కీలక సూచనలు చేసింది. సోషల్ మీడియా యాప్స్‌లలో ఎలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు తెలుపకూడదని ఆర్మీ స్పష్టం చేసింది. భద్రత, సున్నితమైన సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పర్యవేక్షణ ప్రయోజనాల కోసం మాత్రమే ఇన్‌స్టా, ఎక్స్ యాక్సెస్ ఉంటుందని ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు. యాప్స్‌లో పోస్టింగ్స్, లైక్స్, కామెంట్స్ చేయడంపై పూర్తిగా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. కమ్యూనికేషన్ కోసం సిబ్బంది సురక్షితమైన యాప్స్‌ని వినియోగించాలని ఆర్మీ ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది ఆర్మీ.. జాతీయ భద్రత కోసం ఈ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సిందేనంటూ సిబ్బందిని ఆదేశించింది.

## అటల్ కి నివాళులర్పించిన బిజెపి నాయకులు



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 25 :** భారతదేశ మాజి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు లో అవిశ్వాస తీర్మానంలో ఒక ఓటుతో ఓడిపోయిన వాజ్పేయి మాట్లాడుతు చీకటి తోలగిపోయ సూర్యుడు ఉదయిస్తాడు కమళం వికసిస్తాది అని తెలిపాడు అదేవిధంగా రాజకీయం ముఖ్యం కాదు పదవులు ముఖ్యం కాదు నాకు దేశం ముఖ్యం అని తెలిపిన మహానుభావుడు వాజ్పేయి ఆనాడు పాకిస్తాన్ తో కార్గిల్ యుద్ధం విజయం సాధించడానికి ప్రముఖ పాత్ర పోషించిన ఘనుడు అని వారి ఆశయాలను కోనసాగిదం అని తెలిపడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాంజరి రాజు జిల్లా కౌన్సిల్ సభ్యు లు ఈ మణె శేఖర్ మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్,మండల సీనియర్ నాయకులు పంజా బాలయ్య, కర్ణల శ్రీనివాస్ ,బాచిని శివప్రసాద్,సత్యం గారు, కరుణాకర్,శివ , నరేష్ ,చంద్రం నవీన్,మహేష్, శ్యాంప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

● రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల డిసెంబర్ 25,( సమయం న్యూస్) :** ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అవసరం ఉన్నచోట 20 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

-- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం డిసెంబర్25( సమయం న్యూస్). :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో LSC (Logistics Skill Council) మరియు Redington Foundation (COLTE) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 24-12-2025 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఎంపిక డ్రైవ్‌లో 29 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, మొత్తం 51 మంది యువతి, యువకులు శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. మరింత మందికి అవకాశం కల్పించేందుకు డిసెంబర్ 27, 2025 న ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మరో ప్రత్యేక ఎంపిక డ్రైవ్ నిర్వహించి అదనంగా 50 మంది యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వేర్‌హౌస్ స్టోర్ కీపర్, సప్లై చైన్ అసోసియేట్, ఎక్స్‌పోర్ట్%--%ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సులు ఉండగా, 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు ఉన్న యువతి, యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు 13,000 నుంచి 18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# దంత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి.

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● గురువారం జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-25 ( సమయం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న దంత వైద్య సేవలను అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. దంత సమస్యలతో కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ శస్త్ర చికిత్స (రూట్ కెనాల్) చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత కొంతకాలంగా పంటి నొప్పితో బాధపడుతున్నానని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్య నిపుణుల సూచన మేరకు నేడు తనకు రూట్ కేనాల్ ట్రీట్మెంట్ విజయవంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.

దంతాలను పీకే స్థాయి నుంచి ఇప్పుడు దంతాలను కాపాడే సూపర్ స్పెషాలిటీ దంత వైద్య సేవలు నిర్వహించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎదిగాయని, జిల్లా కలెక్టర్ గా తాను, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ కారణంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ విభాగాల్లో క్లిష్టమైన ఆపరేషన్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా ప్రజల సైతం ఆస్పత్రి అందించే విస్తృతమైన వైద్య సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. శస్త్ర చికిత్సలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సత్య అన్వేష్ డా క్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సుష్మితరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ముదిరాజ్ సర్పంచుల సన్మానానికి పోస్టర్ ఆవిష్కరణ

● డిసెంబర్ 30న రవీంద్రభారతిలో ఘన కార్యక్రమం

**పరిగి మున్సిపల్, డిసెంబర్,25(సమయం న్యూస్) :** తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సమన్వయ కమిటీ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ముదిరాజుల సర్పంచులు, ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటల నుంచి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి వికారాబాద్ జిల్లాలోని ముదిరాజ్ సర్పంచులు, ఉపసర్పంచులు అందరూ హాజరై సన్మానాన్ని స్వీకరించాలని నాయకులు కోరారు. ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన జరగనుంది. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అలాగే ఇతర ముదిరాజ్ ప్రముఖులు పాల్గొని సర్పంచులు, ఉపసర్పంచులను సత్కరించనున్నారు. కావున వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల గ్రామపంచాయతీలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు, ఉపసర్పంచులు ఈ రాష్ట్ర స్థాయి సన్మాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌరవాధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, అధ్యక్షులు రామస్వామి ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, పరిగి మునిసిపల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీశైలం ముదిరాజ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పర్శమోని బాబు ముదిరాజ్, ముకుంద శేఖర్ ముదిరాజ్, జనార్ధన్ ముదిరాజ్, చెట్టు కింది నందు ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, తేజ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ వ్యాప్తంగా నేడు ప్రారంభం కానున్న నూతన జోనల్ కార్యాలయాలు.

**హైదరాబాద్, డిసెంబర్ 25(సమయం న్యూస్) :** గ్రేటర్ వ్యాప్తంగా నేడు ప్రారంభం కానున్న నూతన జోనల్ కార్యాలయాలు. మరో ముప్పై సర్కిల్స్ పెంపుతో మొత్తం అరవైకి చేరుకున్న సర్కిల్స్ సంఖ్యనూతన సర్కిల్స్ వార్డు కార్యాలయం లో పని చేస్తాయి.కొత్త వాటితో కలిపి మొత్తం 12 జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేసారు. నూతనంగా ఏర్పడిన జోనల్ కార్యాలయాలు ఉప్పల్, కుత్బుల్లాపూర్,మల్కాజ్గిరి, శంషాబాద్,గోల్కొండ, రాజేంద్రనగర్. కుత్బుల్లాపూర్ జోన్ లో అత్యధికంగా ఏడు సర్కిల్స్, ఎల్ బి నగర్, శంషాబాద్ లో అత్యల్పంగా నాలుగు సర్కిల్స్ ఏర్పాటు చేసారు.

## జ్ఞానానికి వారధి..పుస్తకం

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

● హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ఆధ్వర్యంలో బుక్‌వాక్

**హైదరాబాద్.డిసెంబర్25( సమయం న్యూస్).:** పుస్తకాలు జ్ఞానవారధులని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. 38వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన 'బుక్ వాక్'ను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మ ఆలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియంలోని అందెశ్రీ ప్రాంగణం (బుక్ ఫెయిర్)వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ప్రపంచంలో సాంకేతికత ఎన్ని మార్పులు తీసుకొచ్చినప్పటికీ, పుస్తకానికి ఉన్న విలువ ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు. పుస్తకాలు మనల్ని మరో లోకానికి తీసుకెళ్లే కిటికీల వంటివని అభివర్ణించారు. వ్యక్తిగత వికాసం, ఇతరుల జీవిత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడానికి పఠనం ఒక వారధిలా ఉపయోగపడుతుందని అన్నారు. బాహ్య ప్రపంచం వేగంగా మారినా, పుస్తకాల ద్వారా పొందే జ్ఞానం శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. పాఠకులు, సందర్శకులకు పుస్తక దాన ప్రాధాన్యతను వివరించారు. బుక్‌వాక్ అనంతరం తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఎస్వీ.సత్యనారాయణ బుక్ ఫెయిర్‌లో భాగంగా ఏర్పాటు చేసిన బుక్ డొనేషన్ బాక్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకుబ్, ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, కార్యదర్శి వాసు, ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, సుద్దాల అశోక్‌తేజ, ఎం.వేణుగోపాల్, ఎస్వి.సత్యనారాయణ, నిఖిలేశ్వర్, బిఎస్. రాములు, విరాహత్ అలీ, వల్లీశ్వర్, విజయ్ కుమార్, శిల్పి రమణారెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, ఎకె ప్రభాకర్, ఆనందాచారి, మోహన కృష్ణ, జయదేవ్, మెర్సీ మార్గరెట్, సజయ్, రియాజ్, వెన్నెల గద్దర్ పాల్గొన్నారు.

**జోరుగా సాగుతున్న అక్షర పండుగ...** ఈ నెల 19న ప్రారంభమైన పుస్తక ప్రదర్శన డిసెంబరు 29 వరకు కొనసాగుతుంది. పాఠశాల విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను సేకరిస్తున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఈ ప్రదర్శన కొనసాగుతోంది. ప్రజల్లో పఠనాసక్తిని పెంపొందించేలా ఇటువంటి బృహత్తర నిర్వహిస్తున్న నిర్వాహకులను సీఎస్ అభినందించారు.

## చట్టం అంటే రక్షణ.. భయం కాదు!

● జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఏ. శశికాంత్

**సమయం ఆదిలాబాద్ జిలా ప్రతినిధి :** ఆదిలా బాద్ జిల్లా తలమడుగు మండల వేదికగా నూతన సర్పంచుల సదస్సులో జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులు ఏ. శశికాంత్ చేసిన ప్రసంగం నేటి సమాజానికి ఒక హెచ్చరిక. చట్టం అనేది బాధితుడి కన్నీరు తుడవడానికి పుట్టిన వజ్రాయుధమని, అది స్వార్థపరుల చేతుల్లో వేటగాడి వలగా మారకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత రోజుల్లో గృహహింస నిరోధక చట్టం, అట్రాసిటీ చట్టాల దుర్వినియోగం పెచ్చుమీరుతోంది. ఇది కేవలం ఒక వర్గానికో లేదా వ్యక్తికో సంబంధించిన సమస్య కాదని, సుప్రీంకోర్టు గతంలో అనేక సందర్భాల్లో చెప్పినట్లుగా, ప్రాథమిక దర్యాప్తు లేకుండా కేవలం ఫిర్యాదు అందగానే అరెస్టులు చేయడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. సర్పంచులు గ్రామాల్లో 'ప్రథమ పౌరులు'గా చట్టం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగ నిబంధనలను పక్కనపెట్టి, పర్యవేక్షణ కమిటీలను సంప్రదించకుండా కేవలం రాజకీయ ఒత్తిళ్లతో నమోదయ్యే కేసులను అడ్డుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అధికార యంత్రాంగం కూడా 'రూల్ ఆఫ్ లా'ను అనుసరించాలి తప్ప, కక్ష సాధింపులకు సహకరించకూడదు. ఎప్పుడైతే చట్టం నిష్పక్షపాతంగా పనిచేస్తుందో, అప్పుడే సామాన్యుడికి న్యాయవ్యవస్థపై గౌరవం పెరుగుతుంది. తలమడుగు మండలం నుండి మొదలైన చైతన్యం జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని, అక్రమ కేసుల రహిత గ్రామాలను తీర్చిదిద్దడమే ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలన్నారు. నిర్మించే భవనాలు, రహదారులు కాలక్రమేణా శిథిలం కావచ్చు, కానీ చట్టం ద్వారా మీరు కాపాడిన ఒక్క అమాయక కుటుంబం యొక్క ఆత్మగౌరవం చిరకాలం నిలిచిపోతుందని, చట్టం అంటే భయం కాదు, అది ఒక భరోసా అని చాటిచెప్పినప్పుడే బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజం సాధ్యమవుతుందన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడితో వివాహేతర సంబంధం పెట్టుకొని..

## అడ్డుగా ఉన్నాడని భర్తను చంపిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో నివాసం ఉండే భార్యాభర్తలు లక్ష్మణ్ నాయక్(38), పద్మ(30)గత నెల 25న లక్ష్మణ్ నాయక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా.. పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని తమ్ముడు

2024లో డీఎస్సీలో ఎంపికై ఉప్పునుంతల మండలం బట్టుకాడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న పద్మఈ క్రమంలో పద్మకు, తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న రాత్లావత్ గోపి అనే ఉపాధ్యాయుడితో ఏర్పడిన వివాహేతర సంబంధంతమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపాలని.. గత నెల 24న రాత్రి పడుకొని ఉన్న లక్ష్మణ్ నాయక్ ముక్కు, నోటిపై గుడ్డతో మూసి ఊపిరాడకుండా చంపేసిన పద్మ, గోపిమర్నాడు ఉదయం ఏమి తెలియనట్లు పాఠశాలకు వెళ్ళి, ఇంటి యజమానికి ఫోన్ చేసి, తన భర్త ఎంత ఫోన్ చేసినా ఎత్తడం లేదని, తనకు భయంగా ఉందని ఆందోళనగా నటించిన పద్మతాను ఇంటికి రాగానే ఇంట్లో భర్త చనిపోయి ఉన్నాడని పద్మ నమ్మించగా.. పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుడి తమ్ముడుతమదైన శైలిలో విచారణ జరిపి, అక్రమ సంబంధం వల్లే హత్య జరిగిందని వాస్తవాలను రాబట్టి పద్మ, గోపిలను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించిన పోలీసులు..!!

# పలుచోట్ల మంచినీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్ డిసెంబర్25( సమయం న్యూస్). :** హైదరాబాద్ మహానగరానికి మంచినీటి సరఫరా చేస్తున్న కృష్ణా ఫేజ్ – 1 లో సర్జ్ ట్యాంక్ వద్ద ఉన్న 700 మిమీ డయా ఎంఎస్ పైప్ లైన్ కు ఏర్పడిన లీకేజీని అరికట్టడం, నాసర్లపల్లి నుంచి గోడకొండ్ల వరకు ఉన్న 2200 మిమీ డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌లో దెబ్బతిన్న ఎంఎస్ ఎయిర్ టీలు, వాల్వులను మార్పిడి చేయడం, నాసర్లపల్లి వద్ద 2200 మిమీ డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌పై 600 మిమీ డయా ఎంఎస్ జంక్షన్ పనులు చేపట్టడం, కోదండాపూర్, నాసర్లపల్లి పంపింగ్ స్టేషన్లలో ఉన్న 600 మిమీ డయా పై దెబ్బతిన్న బీఎఫ్ valveలు, ఎన్ఆర్‌లను మార్పిడి చేయడం తదితర మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ పనులు తేదీ: 27.12.2025, శనివారం ఉదయం 6 గంటల నుంచి తేదీ: 28.12.2025, ఆదివారం వారం సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయి. కావున ఈ 36 గంటలు కింద పేర్కొన్న రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. మరమ్మతు పనులు పూర్తి చేసిన అనంతరం నీటి సరఫరా తిరిగి పునరుద్ధరిస్తారు.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

1. O&M డివిజన్ నెం. I: మీరాలం, కిషన్‌బాగ్, బాల్షెట్టి కేట్, మొగల్ పురా, ఫలక్‌నామా, బహదూర్‌పురా, జహనుమా.
2. O&M డివిజన్ నెం. II:మహబూబ్ మాన్షన్, సంతోష్ నగర్, వినయ్‌నగర్, సైదాబాద్, చంచల్‌గూడ, ఆస్మాన్‌గఢ్, యాకుత్‌పురా.
3. O&M డివిజన్ నెం. IV:బొగ్గులకుంట.
3. O&M డివిజన్ నెం. V:నారాయణగూడ, ఆడిక్‌మెట్ రిజర్వాయర్, శివం రిజర్వాయర్, చిల్కలగూడ రిజర్వాయర్.
5. O&M డివిజన్ నెం. VIII:అలియాబాద్ రిజర్వాయర్, రియాసత్ నగర్ రిజర్వాయర్.
6. O&M డివిజన్ నెం. X:దిల్ సుఖ్ నగర్ లోని కొన్ని ప్రాంతాలు.
7. O&M డివిజన్ నెం. XVIII: హార్డ్ వేర్ పార్క్, జల్ పల్లి, తుక్కుగూడ, ఫాబ్ సిటీ.
8. O&M డివిజన్ నెం. XX: మన్నెగూడా.

కావున అంతరాయం ఏర్పడ నున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను కలిసి జరుపుకోవాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగరశాఖ మంత్రి గడ్డం వివేకానంద



**చెన్నూరు డిసెంబర్ 25,( సమయం న్యూస్) :** కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని జరుపుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ఐ ఈ ఎం చర్చ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రతి పండుగను ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరూ సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయలతో పాటు ఒక ప్రయాణం ఉచితంగా అందిస్తుందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అడ్మిషన్ రుసుములు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1వ తేదీ నుండి కుట్టు మిషన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నగర అభివృద్ధి కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టి ఎమ్ ఐ డి సి నుండి అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసే అవకాశం ఉందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. జైపూర్, భీమారం మండలాలలో అంబేద్కర్ భవన్, 25 లక్షల రూపాయలతో జగ్జీవన్ రామ్ భవన్, 25 లక్షల రూపాయలతో షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టడం జరిగిందని, అధికారులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించేందుకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా 2 వేల రూపాయలకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడు తున్నామని తెలిపారు. వచ్చే వేసవికాలంలో చెన్నూరు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా నిరం తరం త్రాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటివరకు 6 వేల ఇండ్లు బేస్మెంట్, 2 వేల 300 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో 4 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 11 ఇండ్లు పూర్తి చేయబడి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇండ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భూమి కలిగి ఉండి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పర్వదినంగా పలు చర్చిలో పాల్గొని కేక్ కట్ చేసిన మంత్రి కొండా సురేఖ.





**వరంగల్ డిసెంబర్25( సమయం న్యూస్):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని దేశాయి పేట, మండి బజార్, లేబర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీ, ఖిలా వరంగల్, నాగమయ్య గుడి ప్రాంతాల్లో గల చర్చిలలో గురువారం రాష్ట్ర దేవాదాయ, అటవీ % పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి గారు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక అని, అన్ని మతాల పండుగలను గౌరవించడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అన్నారు. ప్రజలంతా ఐక్యతతో, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు, కార్పొరేటర్లు శ్రీ సురేష్ జోషి, శ్రీ వస్కుల బాబు, క్రైస్తవ మత పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి 29 వ డివిజన్ రామన్నపేట లో గల ఇండియా పెంతె కోస్తు దేవుని సంఘము(చర్చి)43 వ డివిజన్ లోని మామునూరు ప్రాంతం లో గల ప్లాటినం బాప్టిస్ట్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి..... ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ అరుణ విక్టర్ సంఘ పెద్దలు కె.స్వర్జన్ రాజు ఎం.విజయ్ కుమార్ సుధాకర్ రెవరెండ్ జేమ్స్ రాజ్ క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వేంసూర్, డిసెంబర్25( సమయం న్యూస్):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీనివాస్ రెడ్డి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల సోమిరెడ్డి, పుచ్చకాయల పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, మాధవరెడ్డి, గొర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఏర్పాటుకు చర్యలు

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు మంత్రి గడ్డం వివేకానంద

**మందమర్రిడిసెంబర్ 25,( సమయం న్యూస్). :**ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి పట్టణం దీపక్ నగర్ వార్డులో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం లో భాగంగా చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సి ఎస్ ఆర్, డి ఎం ఎస్ టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నరూ.

# స్కూల్ బస్సు బోల్తా ప్రమాదానికి గురైన విద్యార్థులకు ధైర్యం

- మెరుగైన చికిత్స కు ఆదేశాలు...మంత్రి వాకాటి శ్రీహరి.



**బాలానగర్ డిసెంబర్25( సమయం న్యూస్) .:** ఈ రోజు ఉదయం బెంగళూరు జాతీయ రహదారి పై బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. ఇదే సమయంలో వనపర్తి పర్యటన కు వెళ్తున్న రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు తన కాన్వాయ్ ను ఆపి బస్సు దగ్గరికి వెళ్లారు. ప్రమాద స్థలం లో ఆక్సిడెంట్ అయిన కార్ ను మంత్రి స్వయంగా పక్కకు తోశారు. బోల్తా పడ్డ బస్సును క్రేన్ సాయంతో పక్కకు తీయించారు. హైదరాబాద్ వెళ్లే రహదారి పై భారీగా ట్రాఫిక్ జాం కావడం తో మంత్రి స్వయంగా ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. గాయపడ్డ విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రమాదానికి గురై భయ భ్రాంతులకు లోనైన విద్యార్థులకు మంత్రి ధైర్యంచెప్పారు. ఈ ప్రమాదం లో గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని షాద్ నగర్ డాక్టర్ లకు ఫోన్ చేసి చెప్పారు. విద్యార్థులకు దగ్గరుండి అన్ని చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసి విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వడంతో అటుగా వెళుతున్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.




నల్గొండ పట్టణం మర్రిగూడ బైపాస్ సమీపంలో జరిగిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 19వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు.



నల్లగొండ పట్టణం సిద్ధార్థ కాలనీలో కోమటిరెడ్డి జ్యోతి–వెంకటరెడ్డి కుటుంబాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఈరోజు పరామర్శించారు.

జ్యోతి–వెంకటరెడ్డి కుమారుడు కోమటి రెడ్డి పవన్ రెడ్డి ఇటీవల అమెరికాలో గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# శీతాకాలంలో వీటి జోలికి అస్సలు వెళ్లకండి.. డేంజర్‌లో పడతారు..



చలికాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే చాలా జాగ్రత్తలు పాటించాలి. ఎందుకంటే ఈ సీజన్‌లోనే ఎక్కువ రోగాలు మనల్ని చుట్టుముడుతుంటాయి. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, అస్తమా, శ్వాసకోస ఇబ్బందులు ఉన్నవారు శీతాకాలంలో ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపించాలని అంటారు. చలికాలంలో మన శరీరంలో రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ వ్యవస్థలో మార్పులు జరుగుతుంటాయి..అందుకే ఈ క్రింది వాటి జోలికి అస్సలు వెళ్లకండి

1. శీతాకాలంలో చాలా మంది ఐస్ క్రీమ్స్, చల్లటి పానియాలు,పండ్లు ఎక్కువగా ఫ్రిజ్‌లో దాచిపెడుతుంటారు. అలా ఫ్రిజ్‌లో ఉంచిన పదార్థాలను వెంటనే తినేయంకూడదు. అలా తింటే గొంతు ఇన్ఫెక్షన్లు , జలుబు, రొంప, సైనస్ సమస్యలు వస్తుంటాయి. ఈ సమస్యల వల్ల రాత్రి సరిగా నిద్రపట్టదు.

2. చలికాలంలో ఎక్కువగా స్వీట్స్ తినడం చాలా డేంజర్. ఎందుకంటే చక్కెర పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. దీని వల్ల వైరల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. చాలా వరకు చక్కెర బదులు బెల్లం లేదా తేన వాడటం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

3. ఈ సీజన్ లో ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే చాలా బెటర్. ముఖ్యంగా చిప్స్, ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్స్, జంగ్ ఫుడ్స్ త్వరగా జీర్ణం కావు..అందువల్ల కడుపు ఉబ్బరంగా ఉండటం, గ్యాస్ ట్రబుల్స్ సమస్యలు వస్తుంటాయి.

4. చలికాలం మీకు జలుబు,దగ్గు, జ్వరం వస్తే చాలా వరకు పాలు , పెరుగుకు దూరంగా ఉంటే మంచిది. ఇవి శరీరంలోని శ్లేష్మాన్ని పెంచుతాయి. ఒకవేళ పాలు తాగాలనుకుంటే అందులో కాస్త పసుపు, మిరియాల పొడి కలిపి తాగితే మంచి ఔషదంగా పనిచేస్తుంది.

5. శీతాకాలంలో అస్సలు తినకూడని పదార్థాల్లో వఋఖ్యమైనది మైదా. చాలా మంది మైదా పిండితో చేసిన ఫుడ్ ఐటమ్స్ ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. కానీ దాని వల్ల చాలా నష్టాలు ఉన్నాయని తెలుసుకోరు. మైదాతో చేసిన పదార్థాలు శరీరంలో బద్దకాన్ని పెంచుతాయి. మలబద్దకానికి దారి తీస్తాయి. అందుకే శీతా కాలంలో చాలా వరకు పీచు పదార్థాలు, పోషక విలువలు ఉన్న తృణధాన్యాలు తీసుకుంటే మంచిది.

6. వేయించిన ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బెటర్. చలికాలంలో చాలా మంది వేడి వేడిగా ఏదైనా తినాలనే కోరిక ఉంటుంది. ఎక్కువగా బజ్జీలు, పకోడీలు, సమోసాలు తింటారు. కానీ, వీటిలో ఉండే 'ట్రాన్స్ ఫ్యాట్స్' శరీరంలో మంటను కలిగిస్తాయి. జీర్ణక్రియ సంబంధిత వ్యాధులకు దారి తీస్తుంది. దాంతో తెలియకుండానే అధిక బరువు పెరగడానికి కారణం అవుతుంది.

7. చాలా మంది చలికాలంలో ఎక్కువగా కాఫీ తాగుతూ ఉంటారు. కాఫీ వల్ల శరీరంలో కెఫిన్ పెరిగి డీహైడ్రేషన్ జరుగుతుంది. వింటర్ సీజన్ లో చర్మం మరింత పొడిబారి నిద్రలేమికి దారి తీస్తుంది. కాఫీ, టీ కి బదులు హెర్బల్ టీ లేదా బెల్లం టీ పరిమితంగా తీసుకుంటే మంచిది.

8. రాత్రి పూట ఎక్కవగా తినడం మంచిది కాదు. చలికాలంలో పడుకునే ముందు ఇష్టానుసారంగా తింటే తర్వాత చిక్కుల్లో పడపోతారు. ఎక్కువగా తిని పడుకోవడం వల్ల గ్యాస్, ఎసిడిటీ సమస్యలు వస్తాయి. అందుకే చీకటి పడగానే నిద్రపోవడం, లైట్ ఫుడ్ తీసుకోవడం మంచిదని డాక్టర్లు చెబుతున్నారు.

9.చలికాలంలో ఫుడ్‌తో పాటు ఈ జాగ్రత్తలు కూడా పాటిస్తే మంచిది. చలికాలంలో కిటికీలు, తలుపులు పూర్తిగా మూసేసి ఉంచకండి. దీని వల్ల గదిలో గాలి తగ్గి బాక్టీరియా, వైరస్ వెంటనే వ్యాప్తి చెందుతుంది. చాలా వరకు స్వచ్ఛమైన గాలి వచ్చేలా చూసుకుంటే మంచిది.

10. శీతాకాలంలో చిన్న చిన్న చిట్కాలు అంటే పడుకునే ముందు చేతులకు, పాదాలకు కొబ్బరి నూనె కానీ, ఆవనూనెతో కానీ మసాజ్ చేసుకుంటే మంచిది. స్నానం చేసిన వెంటనే చర్మం తేమగా ఉన్నపుడు కొబ్బరి నూనెతో మాయిశ్చరైజర్ చేసుకుంటే పగుళ్లు, దురదలకు చెక్ పెట్టొచ్చు.



# డెలివరీ తర్వాత బరువు తగ్గాలంటే..!

ప్రసవం తర్వాత స్త్రీ శరీరంలో కలిగే అనేక మార్పులలో బరువు పెరగడం ఒకటి. ఇది ఒకరి నుంచి మరొకరి శరీర తత్త్వాలను, ఆహారపుటలవాట్లను బట్టి ఎదురయ్యే సమస్యలు, మార్పులు వేరుగా ఉండవచ్చు కానీ, సాధారణంగా బరువు పెరగడం మాత్రం దాదాపు అనివార్యమైపోయింది. అలాగని బరువు తగ్గాలనే కంగారులో మొత్తానికి ఆహరం అమాంతం తగ్గించేస్తే మొదటికే మోసం వస్తుంది.

అందుకే డెలివరీ తర్వాత బరువు తగ్గాలంటే ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా తేలికపాటి వ్యాయామం చేయడం, పుష్కలంగా నీరు త్రాగడం, తల్లిపాలు ఇవ్వడం వంటివి ముఖ్యమైనవి. మీ శరీరం కోలుకోవడానికి సమయం ఇవ్వడం, డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ప్రసవం తర్వాత బరువు తగ్గడం అనేది క్రమంగా, సహజంగా జరగాలి.

ప్రసవానంతర సమస్యల్ని దూరం చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేస్తూ క్యాలరీలు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల్ని డైట్లో చేర్చుకుంటే ప్రసవానంతరం త్వరగా, ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు.

ప్రసవం తర్వాత శరీరం శక్తిని కోల్పోయి పూర్తిగా బలహీనపడుతుంది. అయితే ఈ శక్తిని తిరిగి కూడగట్టుకోవాలంటే.. వ్యాయామం చక్కటి మార్గం అంటున్నారు వైద్య నిపుణులు వ్యాయామం చేసే క్రమంలో ఎండార్ఫిన్లు, డోపమైన్, సెరటోనిన్ వంటి హ్యాపీ హార్మోన్లు శరీరంలో విడుదలవుతాయి. ఇవి శరీరంలో శక్తిని పెంచడంతో పాటు ప్రశాంతతను అందిస్తాయని అంటున్నారు.

బిడ్డకు జన్మనిచ్చాక నిద్రలేమి, అలసటతో తీవ్రమైన ఒత్తిడి ఎదురవుతుంటుంది. అయితే విబిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం వంటివి ఒత్తిడిని తరిమి కొట్టి మానసిక ప్రశాంతతను అందిస్తాయి. ఇలా ప్రశాంతంగా ఉండడం వల్ల బిడ్డ ఎదుగుదలకు పరోక్షంగా మేలు జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. గర్భదారణ సమయంలో దృడంగా ఉంచడానికి కొన్ని వ్యాయామాలు ఎలా మేలు చేస్తాయో ప్రసవానంతరం తిరిగి పూర్వపు స్థితికి



తీసుకురావడంలో సహకరిస్తాయి(ఎవశ్రీజూం). ముఖ్యంగా డెలివరి తర్వాత అధిక బరువును తగ్గించుకోవడం, పొట్ట తగ్గించుకోవడంలో ఇది మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

సుఖ ప్రసవమైనా, సిజేరియన్ అయినా.. డెలివరీ అయిన ఆరు వారాల తర్వాతే వ్యాయామం మొదలు పెట్టమని సలహా ఇస్తుంటారు వైద్యులు. అయినా ఈ క్రమంలో ముందు ఓసారి డాక్టర్ వద్ద ఆరోగ్య పరిస్థితిని సమీక్షించుకున్నాకే ఎక్సర్ సైజ్ ప్రారంభించడం మంచిది. అలాగే దీన్ని బట్టీ మీరు ఎలాంటి వ్యాయామాలు చేయచ్చో కూడా డాక్టర్ సూచిస్తారు. సాధారణంగా బ్రిస్క్ వాకింగ్(దీతీఅంఎ ఔఖ్రీనెఅఅస్త్ర), ఈత, యోగా, సైక్లింగ్, పిలాటిస్, తక్కువ తీవ్రత ఉండే ఏరోబిక్ వ్యాయామాలు. పరుగు– జాగింగ్.. వంటివి ప్రసవానంతర సమస్యల నుంచి త్వరగా కోలుకునేందుకు తోడ్పడతాయంటున్నారు నిపుణులు. అలాగే ఒకేసారి ఎక్కువ సమయం వ్యాయామాలు చేయకుండా.. క్రమంగా కొంత సమయాన్ని పెంచుకుంటూ పోవడం మంచిదంటున్నారు నిపుణులు.

ప్రసవం తర్వాత కొన్ని రోజులకు నెమ్మదిగా నడవడం ప్రారంభించి తర్వాత వేగం పెంచాలి. శిశువును ఎత్తుకుని నడవడం కూడా మంచిది. శరీరం కోలుకున్న తర్వాత చురుకైన నడక, సైక్లింగ్ వంటివి చేయవచ్చని (వారానికి కనీసం 150 నిమిషాలు లక్ష్యంగా పెట్టుకోండి) నిపుణులు చెబుతున్నారు.

ప్రసవం తర్వాత 6–12 నెలల్లో బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మొదటి 6 వారాల్లో సగం బరువు తగ్గుతారు. హార్మోన్ల మార్పులు, నిద్రలేమి, ఒత్తిడి బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి, కాబట్టి ఓపిక అవసరం. ఏదైనా వ్యాయామం లేదా ఆహార ప్రణాళిక ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు వంటివి ఉంటే ఈ చిట్కాలు(ఎఅజూం) మీ బరువు తగ్గించే ప్రయాణంలో సహాయపడతాయి.. కానీ మీ శరీరాన్ని నయం చేసుకోవడానికి సమయం ఇవ్వడం చాలా ముఖ్యం.

ముఖ్యంగా ప్రసవం తర్వాత మీ శరీరం అనేక మార్పులకు లోనవుతుంది. అత్యంత సాధారణ ఆందోళనలలో ఒకటి బొడ్డు చుట్టూ పేరుకుపోయే కొవ్వు. ప్రసవం తర్వాత మీ నడుము చుట్టూ కొంత అదనపు బరువు ఉండటం పూర్తిగా సాధారణం, కానీ ఓపిక, సరైన విధానంతో మీరు క్రమంగా మీ గర్భధారణ కు ముందు ఆకారాన్ని తిరిగి పొందవచ్చు.

**డెలివరీ తర్వాత పొట్ట దగ్గర కొవ్వు ఎందుకు ఉంటుంది?**

గర్భధారణ సమయంలో మీ శరీరం శిశువును పోషించడానికి, తల్లి పాలివ్వడానికి సిద్ధం చేయడానికి కొవ్వును నిల్వ చేస్తుంది. ప్రసవం తర్వాత గర్భాశయం దాని అసలు పరిమాణానికి కుంచించుకుపోవడానికి సమయం పడుతుంది. విస్తరించిన ఉదర కండరాలు బలాన్ని తిరిగి పొందడానికి వారాలు లేదా నెలలు పట్టవచ్చు. హార్మోన్ల మార్పులు, నిద్ర లేకపోవడం, ఒత్తిడి కూడా బరువు నిలుపుదలకు దోహదం చేస్తాయి.

మీ శరీరం కోలుకోవడానికి సమయం ఇవ్వడం ముఖ్యం. బరువు తగ్గడం లేదా వ్యాయామ దినచర్యను ప్రారంభించడానికి ముందు కనీసం 6–8 వారాల ప్రసవానంతరం వేచి ఉండాలని వైద్యులు సాధారణంగా సిఫార్సు చేస్తారు. మీకు సి–సెక్షన్ ఉంటే మీకు ఎక్కువ కోలుకునే సమయం అవసరం కావచ్చు.

# పేగు బ్యాక్టీరియాతో మధుమేహానికి చెక్!

మానవాళి ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలలో మధుమేహం(డయాబెటిస్)ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 500 మిలియన్ల మందికిపైగా ఈ వ్యాధి బాధితులే. నియంత్రణ తప్ప నివారణ లేని ఈ చక్కెర వ్యాధి(ణఖుఎవ్వం) అనేక ఇతర వ్యాధుల వ్యాప్తికి కారణమవుతోంది. అలాగే, చికిత్సలకు అవరోధంగా మారుతోంది.

మరోవైపు డయా బెటిస్‌కు చెక్ పెట్టేదిశగా అనేక పరిశోధనలు జరుగుతు న్నాయి. ఎందరో శాస్త్రవేత్తలు(ంఽఱవత్‌ఱర్ం) ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యూనివర్శిటీ ఆఫ్ లూవైన్ (బెల్జియం), ఇంపీరియల్ కాలేజ్ (లండన్) పరిశోధకులు మధుమేహం నియంత్రణలో కొత్త విషయాన్ని కనుగొ న్నారు. వీరు చేపట్టిన తాజా పరిశోధన ఫలితాలు మెట బాలిజం నేచర్ జర్నల్లో ప్రచురితమయ్యాయి.

చిన్నపేగులోని గట్ బ్యాక్టీరియా ఉత్పత్తిచేసే ట్రై మెథైల్ అమైన్(టీఎంఏ) అనే జీవసంబంధమైన అణువు మధుమేహాన్ని నియంత్రించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఇంపీరియల్ కాలేజ్ (లండన్) ప్రొఫెసర్ మార్క్– ఇమ్మాన్యుయేల్ డుమాస్ నేతృత్వంలోని అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం గుర్తించింది.

ఇన్సులిన్ నిరోధకత, టైప్ 2 డయాబెటిస్ ను ఎదుర్కొనేందుకు ఈ టీ ఎంఏ సహా యపడుతుందని తేల్చారు. ఆరోగ్యకరమైన రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు ట్రై మెథైల్ అమైన్ (టీఎంఏ) మద్దతు ఇస్తుందని నిర్ధారించారు.

2005లో ఈ ఆలోచన సందేహాస్పదంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు శాస్త్రీయ సమాజంలో ఇది విస్తృతంగా ఆమోదించబడింది. అనేక ఆహారాలలో (గుడ్లు, మాంసం, చేపలు) కనిపించే పోషక పదార్థం కోలిన్ నుండి గట్ సూక్ష్మ జీవుల ద్వారా టీఎంఏ ఉత్పత్తి అవుతుంది. ఇది రక్తంలోని ఐరాక్ 4 (ఐఆర్ఏకే) అనే రోగనిరోధక ప్రొటీన్‌ను నిరో ధించి, శరీరంలో మంటలను తగ్గిస్తుంది.

అధిక కొవ్వు పదార్థాలతో కూడిన ఆహారం వల్ల వచ్చే ఈ మంటలు ఇన్సులిన్ రెసిస్టెన్స్కు కారణమవుతుంది. ఇలాంటి సమయాల్లో టీఎంఏ మంటలను అడ్డుకుని, రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగ్గా నియంత్రిస్తుందని తాజా పరిశోధన కనుగొంది.

మానవ కణ నమూనాలు, ఎలుకలపై అధ్యయనాలు, మాలిక్యులర్ స్క్రీనింగ్ వంటి ప్రయోగాల ద్వారా, ఐరాక్ ను టీఎంఏ బంధించగలదని, దాని కార్యకలా పాలను తగ్గించగలదని పరిశోధకులు నిరూపించారు. ఇది కొవ్వు పదార్థాల ద్వారా ప్రేరేపించబడిన వాపును తగ్గిస్తుంది. ఇన్సులిను ప్రతిస్పందించేశరీర సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది.

ఫలితంగా, ఈ ట్రై మెథైల్ అమైన్ (టీఎంఏ) అనే అణువు హానికరమైన జీవక్రియ ప్రతిస్పందనలను ఎదుర్కొంటుందని పరిశోధకులు గుర్తించారు. వీరి పరిశోధనలు కొత్త డయాబెటిస్చి కిత్సలకు ఆశాజనకమైన మార్గాన్ని అందిస్తాయని బెల్జియంలోని లూవైన్ విశ్వవిద్యాలయం సహ–సీనియర్ రచయిత ప్రొఫెసర్ పాట్రిస్ పేర్కొన్నారు. ఇప్పటి దాకా చిన్న పేగులోని మైక్రోబ్స్ (గట్ బ్యాక్టీరియా)ను మధుమేహానికి హానికరంగా భావించేవారు. కానీ, ఈ అధ్యయనం మునుపటి అంచనాలను తారుమారుచేసిందని పాట్రిస్ తెలిపారు. ప్రస్తుతానికి తమ పరిశోధన ఫలితాలు ప్రారంభ దశకు సంబంధించినవేనని, ఈ దిశగా విస్తృత పరిశోధ నలు జరగాల్సివుందన్నారు.



# దేశం కోసం, త్రివర్ణ పతాకం గౌరవం కోసం ఆడుతున్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



గురువారం జరిగిన సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరు తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. 2014కి ముందు క్రీడా విభాగంలో ,జట్టు ఎంపికలో ఉన్న అవకతవకలు ఇప్పుడు మ-ంగిశాయని ఆయన అన్నారు. ఇప్పుడు పేద కుటుంబాల పిల్లలు కూడా కష్టపడి పని చేయడం ప్రతిభ ద్వారా ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ నైపుణ్యాలను ప్రోత్సహించడానికి నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, నగరాల నుంచి గ్రామాల వరకు అన్ని నేపథ్యాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొనడం దాని పరిధి, ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. 'ఈ ఉత్సవం యువత నిర్మాణం ద్వారా జాతి నిర్మాణం అనే మంత్రానికి బలమైన స్తంభంగా మారుతోంది. సంసద్ క్రీడా ఉత్సవం ద్వారా దేశం వేల మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లను పొందుతోంది. క్రీడల నుంచి నేర్చుకునే క్రీడా స్ఫూర్తి, గెలుపు ఓటములకు మించి, సమర్థులైన, క్రమశిక్షణ కలిగిన యువతను సృష్టించడంలో సహాయపడుతుంది. అటువంటి యువతే దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఈ ఉత్సవం సమాజ ఆలోచనలను మార్చడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది' అని ప్రధానమంత్రి అన్నారు.' దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి చాలా ఉదాహరణలు వస్తున్నాయి, ఇవి మొత్తం దేశానికి స్ఫూర్తినిస్తున్నాయి. ఎక్కడో ఒక వికలాంగ క్రీడాకారిణి సవాళ్లను చిన్నగా చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను తాకుతోంది, ఎక్కడో ఒక మైదానంలో ఒక కుమార్తె తన కలలను నెరవేర్చుకోవడంలో బిజీగా ఉంది. సంసద్ స్పోర్ట్స్ ఫెస్టివల్ అటువంటి క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాన్ని కల్పిస్తోంది ' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. గతంలో పిల్లలు ఆడుకోవడానికి తిట్టే సమాజంలో మార్పు ఒక దశాబ్దంలోనే సాధ్యమైందని, ఇప్పుడు తల్లిదండ్రులు ఆటలాడటం జీవితాన్ని నాశనం చేయదని గ్రహించారని, పిల్లలు క్రీడలలో పురోగతి సాధించడం ద్వారా తమ కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం గ్రామం ,సమాజం విధిని మార్చగలరని ఆయన అన్నారు.' 2014 కి ముందు క్రీడల పేరుతో క్రీడా శాఖ, జట్టు ఎంపిక మౌలిక సదుపాయాలలో జరిగే అవకతవకలు ఆగిపోయాయి. పేద కుటుంబాల పిల్లలు కూడా చిన్న వయస్సులోనే ఉన్నత స్థాయికి చేరుకోగలరు. నిన్న, పదిహేను-ఇరవై ఏళ్ల యువకుడు క్రీడా మైదానంలో సెంచరీ సాధించాడు; కొందరు 32 బంతుల్లో, మరికొందరు 40 బంతుల్లో. ఇదే వారి బలం. మన యువత ఆడటానికి మరిన్ని వేదికలను అందిస్తున్నాము. ఖేలో ఇండియా, సంసద్ ఖేల్ మహోత్సవ్ వివిధ ఆటల ద్వారా ప్రతిభావంతులను గుర్తిస్తున్నారు. మన దేశంలోని రెండో మూడో టైర్ నగరాల్లో కూడా ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలు నిర్మితమవుతున్నాయి.' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. 2014 కి ముందు దేశ క్రీడా బ్జడెట్ ?1,200 కోట్ల కంటే తక్కువగా ఉండేదని, ఇప్పుడు అది ?3,000 కోట్లకు మించి ఉందని ఆయన అన్నారు. ÷క్షఖా (టా÷-గ్గ÷ట్ ఒలింపిక్ పోడియం) పథకం ద్వారా అ÷-లథెట్లకు నెలకు ?25,000 నుంచి ?50,000 వరకు సహాయం అందుతున్నదని ఆయన అన్నారు. 'ఈ ప్రయత్నాలన్నీ ప్రయోజనాలను అందిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో, మన అ÷-లథెట్లు అసాధారణంగా బాగా రాణించారు. వారు టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు, పారిస్ పారాలింపిక్స్‌లో 29 పతకాలు గెలుచుకోవడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఆసియా క్రీడల్లో 100కి పైగా పతకాలు గెలుచుకోవడం ద్వారా మేము మా అత్యుత్తమ ప్రదర్శనను సాధించాం. భారత అ÷-లథెట్లు ప్రపంచ క్రీడా పటంలో దేశానికి కొత్త గుర్తింపును అందిస్తున్నారు' అని ఆయన అన్నారు. 2030లో అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుందని, యువతకు గొప్ప వేదికగా నిలిచే భారతదేశాన్ని ప్రపంచం చూస్తుందని ఆయన అన్నారు. 2036లో అతిపెద్ద క్రీడా కార్యక్రమం అయిన ఒలింపిక్స్‌ను నిర్వహించడానికి భారతదేశం కూడా కృషి చేస్తోందని, ప్రస్తుతం 10 లేదా 12 సంవత్సరాల వయస్సు గల యువకులు అక్కడ భారతదేశం ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన అన్నారు. మనం వారిని కనుగొని, పెంపొందించి, జాతీయ వేదికపైకి తీసుకురావాలి, సంసద్ ఖేల్ మహోత్సవ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.'ఈ రోజు నేను దేశంలోని ప్రతి ఆటగాడికి చెప్పాలనుకుంటున్నాను, మీరు మీ విజయం కోసం మాత్రమే ఆడడం లేదు. మీరు మీ దేశం కోసం, త్రివర్ణ పతాక గౌరవం కోసం ఆడుతున్నారని అన్నారు.

## వైభవ్ సూర్యవంశీపై శశి థరూర్ ప్రశంసలు



యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ ఏడాది అత్యుత్తమ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. 2025 ఐపీఎల్‌లో అరంగేట్రం నుంచి తాజాగా విజయ్ హజారే ట్రోఫీలో భారీ సెంచరీ దాకా అదిరే ఆటతో ఆకట్టుకుంటున్నాడు. బుధవారం విజయ్ హజారేలో అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ బిహారీ కుర్రాడు 190 పరుగులు భారీ ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. దీంతో అతడి ప్రతిభను కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రశంసించారు. వైభవ్‌ను ఏకంగా భారత దిగ్గజం సచిన్ తెందూల్కర్‌తో పోల్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో థరూర్ ఓ పోస్ట్ షేర్ చేశారు. టీనేజీ వయసులోనే మాజీ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సందర్భాన్ని థరూర్ గుర్తుచేశారు. అలాగే ఇప్పుడు వైభవ్‌ను కూడా టీమ్‌ఇండియాలోకి తీసుకోవాలని అన్నారు. 'గతంలో 14ఏళ్ల వయసులోనే సచిన్ తెందూల్కర్ క్రికెట్‌లో అసాధారణ ప్రదర్శన చేయడం చూశాం. ఆ తర్వాత ఏం జరిగిందో మనందరికీ తెలుసు. అలాగే వైభవ్ సూర్యవంశీని టీమ్‌ఇండియాలోకి తీసుకునేందుకు ఇంకా ఎందుకు వేచి చూస్తున్నారు' అని శశి థరూర్ ఎక్స్‌లో రాసుకొచ్చారు. వైభవ్‌పై తాజాగా శశి థరూర్ చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆలోచనలో పడేశాయి. కొందరు ఆయన కామెంట్స్‌ను సమర్థిస్తూ, అతడికి టీమ్‌ఇండియాలో అవకాశం ఇస్తే బాగుంటుందని అంటున్నారు. కానీ, ప్రస్తుతం వైభవ్ వయసు 14 ఏళ్ల 273 రోజులు. ఐసీసీ నిబంధనల ప్రకారం, ఇంత చిన్న ఏజ్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం కుదరదు. 2020లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ యంగ్ ప్లేయర్ల అరంగేట్రంపై ఓ నిబంధన తీసుకొచ్చింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయాలంటే కనీసం 15 ఏళ్లు నిండి ఉండాల్సిందే. ఈ లెక్కన 2026 మార్చి తర్వాతే వైభవ్? పేరును టీమ్‌ఇండియాకు పరిశీస్తారు. అయితే ఆ తర్వాత కూడా వెంటనే జాతీయ జట్టులోకి వస్తాడని చెప్పలేం. అప్పటి ప్రదర్శనను దృష్టిలో ఉంచుకొని సెలక్టర్ల ఎంపిక ప్రక్రియ ఉంటుంది. అయితే వైభవ్ ఇదే ఫామ్ కొనసాగిస్తే టీమ్‌ఇండియా సీనియర్ జట్టులోకి వచ్చేందుకు ఎక్కువ సమయం పట్టదేమో!తాజాగా విజయ్ హజారేలో అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ దుమ్ముదులిపాడు. ఏకంగా 16 ఫోర్లు, 15 సిక్స్‌లతో 84 బంతుల్లోనే 190 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే లిస్ట్ ం క్రికెట్‌లో చరిత్రలో సెంచరీ బాదిన అతిపిన్న వయస్కుడిగా సూర్యవంశీ రికార్డుల్లోకెక్కాడు. ఈ సెంచరీ బాదిన నాటికి వైభవ్ వయసు 14ఏళ్ల 272 రోజులు. అతడు జహూర్ ఇలాహి (15 ఏళ్ల 209 రోజులు, 1986) రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.

# ఇంగ్లాండ్‌తో బాక్సింగ్ డే టెస్ట్‌కు ఆసీస్ రెడీ..




యాషెస్ సిరీస్ 2025-26లో ఇప్పటికే 3-0తో ఆధిక్యంలో ఉండి సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా, ఇప్పుడు ఇంగ్లాండ్‌ను క్లీన్ స్వీప్ చేసే దిశగా అడుగులు వేస్తోంది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'బాక్సింగ్ డే' టెస్టు కోసం ఆస్ట్రేలియా ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. సాధారణంగా స్పిన్నర్లకు సహకరించే చరిత్ర ఉన్న ఎంసీజీ పిచ్‌పై, ఈసారి ఒక్క స్పిన్నర్ కూడా లేకుండా కేవలం నలుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాలని నిర్ణయించుకుంది. గాయపడిన స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ స్థానంలో జట్టులోకి వచ్చిన యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీని తుది జట్టు నుంచి తప్పించారు. మెల్‌బోర్న్ పిచ్‌పై ఉన్న పచ్చిక, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఈ నిర్ణయం తీసుకున్నారు.'ప్రస్తుతం పిచ్‌పై ఉన్న గడ్డి చూస్తుంటే ఇది సీమ్ బౌలర్లకు స్వర్గధామంలా కనిపిస్తోంది. అందుకే మేం స్పిన్నర్ లేకుండా నలుగురు పేసర్లతో వెళ్లాలని నిర్ణయించుకున్నాం,' అని స్మిత్ మీడియాకు వెల్లడించారు. సుమారు నాలుగేళ్ల విరామం తర్వాత వెస్ట్రన్ ఆస్ట్రేలియా వేగశీలి జై రిచర్డ్సన్ టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉంది. అతనితో పాటు స్థానిక హీరో స్కాట్ బోలాండ్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టును ముందుండి నడపనున్నారు. మిగిలిన ఒక స్థానం కోసం మైఖేల్ నెసెర్, బ్రెండన్ డాగెట్ మధ్య పోటీ నెలకొంది. గతంలో అడిలైడ్ టెస్టులో రిచర్డ్సన్ ఐదు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్‌ను దెబ్బతీసిన సంగతి తెలిసిందే. రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు పనిభారం కారణంగా విశ్రాంతినివ్వడంతో, స్టీవ్ స్మిత్ మరోసారి జట్టు పగ్గాలు చేపట్టారు. అడిలైడ్ టెస్టులో రాణించిన వెటరన్ ఓపెనర్ ఖవాజా తన స్థానాన్ని నిలబెట్టుకోగా, జోష్ ఇంగ్లిస్ బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది. ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఎంసీజీలో ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండా ఆస్ట్రేలియా బరిలోకి దిగడం చాలా అరుదు. గతంలో షేన్ వార్న్, నాథన్ లైయన్ ఇక్కడ ఎన్నో అద్భుతాలు చేశారు. అయితే, ప్రస్తుత ఆసీస్ పేస్ అటాక్ ఫామ్ చూస్తుంటే, బజ్‌బాల్ వ్యూహంతో వస్తున్న ఇంగ్లాండ్‌ను మరోసారి ఇబ్బంది పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

ఆస్ట్రేలియా జట్టు: ట్రావిస్ హెడ్, జేక్ వెదరాల్డ్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, మైఖేల్ నెసెర్, మిచెల్ స్టార్క్, జై రిచర్డ్సన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్.

ంగ్లాండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జమీ స్మిత్, విల్ జాక్స్, గస్ అట్కిన్సన్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్.

## ఇంగ్లాండ్ కొత్త కోచ్‌గా రవిశాస్త్రి



ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఘోర ఓటమి ఇంగ్లాండ్ క్రికెట్లో పెను భూకంపాన్ని సృష్టిస్తోంది. కేవలం 11 రోజుల్లోనే 3-0తో సిరీస్‌ను కోల్పోవడంతో ప్రస్తుత హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇంగ్లాండ్ జట్టుకు కొత్త ఆలోచనా విధానం అవసరమని మాజీ ఇంగ్లీష్ స్పిన్నర్ మాంటీ పనేసర్ అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఎలా ఓడించాలో రవిశాస్త్రికి బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. 'ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మానసికంగా, శారీరకంగా, వ్యూహాత్మకంగా ఎలా దెబ్బతీయాలో తెలిసిన వ్యక్తి కావాలి. రవిశాస్త్రికి ఆ అనుభవం ఉంది. ఆయనే ఇంగ్లాండ్ తదుపరి హెడ్ కోచ్ కావాలని నేను భావిస్తున్నాను.' - మాంటీ పనేసర్ఆస్ట్రేలియాలో రవిశాస్త్రి సాధించిన విజయాలు అసాధారణం. ఆయన పర్యవేక్షణలో భారత జట్టు ఆస్ట్రేలియాలో రెండు చారిత్రాత్మక టెస్ట్ సిరీస్‌లను గెలుచుకుంది. 2018-19లో 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. 2020-21లో 2-1తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ రికార్డులే ఇప్పుడు రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్ రేసులో నిలబెడుతున్నాయి. బ్రెండన్ మెకల్లమ్ ప్రవేశపెట్టిన దూకుడుగా ఆడే 'బాజ్‌బాల్' విధానం ఆరంభంలో విజయాలను అందించినా, కీలకమైన సమయాల్లో విఫలమవుతోంది. 2024 నుంచి ఇంగ్లాండ్ 12 టెస్టుల్లో గెలిచి, 13 టెస్టుల్లో ఓడిపోయింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్ల ముందు ఈ వ్యూహం పారకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన పదవి గురించి వస్తున్న వార్తలపై మెకల్లమ్ స్పందిస్తూ.. అది తన చేతుల్లో లేదని తేల్చి చెప్పారు. 'నా పని నేను చేసుకుంటూ పోతాను. ఈ సిరీస్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. కానీ నేను కోచ్‌గా కొనసాగుతానా లేదా అనేది నిర్ణయించాల్సింది మేనేజ్‌మెంట్' అని ఆయన పేర్కొన్నారు. యాషెస్ ఘోర పరాజయం తర్వాత ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. మరి రవిశాస్త్రి నిజంగానే ఇంగ్లాండ్ కోచ్ బాధ్యతలు చేపడతారా అన్నది వేచి చూడాలి.

## తెలుగు జట్లకు తప్పని ఓటమి!



ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆంధ్ర, హైదరాబాద్ జట్లు శుభారంభాన్ని అందుకోలేకపోయాయి. ఢిల్లీ చేతిలో ఆంధ్ర, ఉత్తరప్రదేశ్ చేతిలో హైదరాబాద్ ఓటమిపాలయ్యాయి. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర 4 వికెట్ల తేడాతో ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. విరాట్ కోహ్లీ( 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 131) విధ్వంసకర శతకంతో ఆంధ్ర ఓటమిని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆంధ్ర నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 298 పరుగులు చేసింది. ఆంధ్ర బ్యాటర్లలో రికీ భుయ్(105 బంతుల్లో 11 ఫోర్లు, 7 సిక్స్‌లతో 122) సెంచరీతో రాణించగా.. నితీష్ రెడ్డి(23)తీవ్రంగా నిరాశపర్చాడు. అనంతరం ఢిల్లీ 37.4 ఓవర్లలో 6 వికెట్లకు 300 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 131) సెంచరీతో చెలరేగగా.. ప్రియాన్ష్ ఆర్య(74), నితీష్ రాణా(77) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆంధ్ర బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి ఒక వికెట్ తీయగా.. సత్యనారయణ రాజు, మారమ్‌రెడ్డి హేమంత్ రెడ్డి రెండేసి వికెట్లు తీసారు. నర్సింహ్మా రాజు ఒక వికెట్ పడగొట్టాడు. యూపీతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 84 పరుగుల తేడాతో చిత్తయ్యింది. యూపీ బౌలర్ జీషన్ అన్సారీ (4/31) నాలుగు వికెట్లతో హైదరాబాద్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 324 పరుగులు చేసింది. కెప్టెన్ రింకూ సింగ్(67)తో పాటు ధ్రువ్ జురెల్(80), ఆర్యన్ జుయల్(80), అభిషేక్ గోస్వామి(81) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం హైదరాబాద్ 240 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. తన్మయ్ అగర్వాల్(53) హాఫ్ సెంచరీతో రాణించగా.. కెప్టెన్ రాహుల్ సింగ్(47), వరుణ్ గౌడ్(45) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు.

## పాక్ అండర్ 19 జట్టుపై మాజీ పేసర్ సంచలన ఆరోపణలు..




పాకిస్థాన్ క్రికెట్‌లో వివాదాలు కొత్తేమీ కాదు, కానీ తాజాగా ఆ దేశ మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. పాకిస్థాన్ అండర్-19 జట్టులో ఆడుతున్న ఆటగాళ్లందరూ తమ వయస్సును తక్కువ చేసి చూపుతున్నారని, వారు నిజానికి 'టీనేజర్లు' కాదని ఆసిఫ్ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ జూనియర్ జట్టు ప్రదర్శనపై సమీక్ష చేస్తున్న క్రమంలో ఆసిఫ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ఖఅః) పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ప్రస్తుతం అండర్-19 జట్టులో ఉన్న ఆటగాళ్ల ముఖాలు చూడండి. వారిని చూస్తే ఎవరికైనా వారు 19 ఏళ్ల లోపు వారని అనిపిస్తుందా? వారి అసలు వయస్సు 25 నుంచి 28 ఏళ్ల మధ్య ఉంటుంది. కానీ కాగితాల్లో మాత్రం వారు 17-18 ఏళ్ల కుర్రాళ్లుగా చెలామణి అవుతున్నారు' అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ వయస్సు మోసం వల్ల పాకిస్థాన్ క్రికెట్ భవిష్యత్తు నాశనమవుతోందని ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మీరు అండర్-19 స్థాయిలోనే వయస్సును దాచిపెట్టి ఆడితే, రేపు సీనియర్ జట్టులోకి వచ్చేసరికి వారు త్వరగా అలసిపోతారు. అందుకే పాక్ బౌలర్లు 27 ఏళ్లకే రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తున్నారు. ఎందుకంటే వారు అప్పటికే శారీరకంగా 35 ఏళ్ల వయస్సును దాటి ఉంటారు' అని ఆయన విశ్లేషించారు. పాకిస్థాన్ క్రికెటర్ల వయస్సుపై అనుమానాలు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో షాహిద్ అఫ్రిది తన ఆత్మకథలో తన వయస్సు గురించి తప్పుడు వివరాలు ఉన్నాయని ఒప్పుకున్న విషయం తెలిసిందే. అలాగే నసీమ్ షా వంటి ఆటగాళ్ల వయస్సుపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. కానీ ఇప్పుడు ఒక మాజీ ఆటగాడే నేరుగా ప్రస్తుత జట్టును టార్గెట్ చేయడం పీసీబీని ఇరకాటంలో పడేసింది. మహమ్మద్ ఆసిఫ్ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇంకా అధికారికంగా స్పందించలేదు. జూనియర్ స్థాయిలో ఇలాంటి మోసాలు జరిగితే ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. క్రికెట్‌లో పారదర్శకత ఉండాలని, కేవలం విజయాల కోసం వయస్సును తక్కువ చేసి చూపడం వల్ల ఒరిగేదేమీ లేదని ఆసిఫ్ తన ఇంటర్వ్యూని ముగించారు. మరి ఈ ఆరోపణలపై పీసీబీ విచారణ జరుపుతుందో లేదో వేచి చూడాలి.



# ప్రభాస్ అభిమానులకు కిక్కు

## రాజే యువరాజే  సాంగ్ ప్రోమో విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ హర్రర్ కామెడీ ఎంటర్టైనర్ 'ది రాజా సాబ్'. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఒక స్పెషల్ గిఫ్ట్‌ను అభిమానులకు అందించింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర నిర్మాణ సంస్థ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' ఒక బ్యూటిఫుల్ మ్యూజికల్ సర్ప్రైజ్‌ను విడుదల చేసింది. 'రాజే యువరాజే..' అంటూ సాగే పాట ప్రోమోను రిలీజ్ చేస్తూ, ప్రభాస్ వింటేజ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది. ఈ పాటలో థమన్ అందించిన సంగీతం మ్యాజికల్ గా ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు భామలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 9న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతుంది చిత్రబృందం.



## అందాలతో హాట్ బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్..

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్తడే పార్టీలకు , పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్తడే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది. అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది.

## అందరి కళ్ళు ఆమెపైనే!

హీరోల సంగతి కాస్త పక్కన పెడితే.. హీరోయిన్లు ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. మరొకసారి బక్క చిక్కిపోయి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అయితే హీరోయిన్లు అందరూ ఇలాగే ఉంటారా అంటే కాదనే చెప్పాలి. కొంతమంది హీరోయిన్స్ మాత్రం తమ శరీరంలో జరిగే అనూహ్య మార్పుల కారణంగా ఉన్నట్టుండి బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్య పరుస్తారు. ఆ తర్వాత సన్నబడి ఆ కొత్త లుక్కుతో మరోసారి ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అలాంటి వారి జాబితాలోకి ప్రముఖ హీరోయిన్ నివేదా థామస్ కూడా వచ్చి చేరింది.  ఒకప్పుడు తన అందంతో నటనతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఈమె సడన్ గా 35 చిన్నకథ కాదు అనే సినిమాలో గుర్తుపట్టలేనంతగా.. తల్లి పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. బరువు పెరిగిపోయి విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె ఇప్పుడు మళ్లీ తన గ్లామర్ టచ్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. స్లీవ్ లెస్ చుడీదార్ ధరించిన ఈమె తన అందంతో కాస్త బరువు తగ్గి స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఒక తాజాగా నివేదా థామస్ షేర్ చేసిన ఆ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా పిక్ అప్ ది డే అని అవమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అలా తన అందంతో మరోసారి వార్తల్లో నిలిచింది నివేదా థామస్. నివేదా థామస్ సినిమాల విషయానికొస్తే.. చివరిగా 35 చిన్న కథ కాదు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు ప్రకటించకపోయినా ఇలా తన లుక్కుతో హాట్ టాపిక్ గా మారింది. 1994 నవంబర్ 2న మద్రాసులో జన్మించిన ఈమె ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది. పేరుకే తమిళ నటి అయినప్పటికీ ఏకంగా ఆరు భాషలను అనర్గళంగా మాట్లాడగలదు. అలా మలయాళం, తమిళ్ ఫ్రెంచ్, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించింది.





## శంబాల మిస్టరీని ఛేదించిన ఆది సాయికుమార్


ఆది సాయికుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం శంబాల. ఈ సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించగా.. అర్చన ఐయ్యర్ కథానాయికగా నటించింది. రవి వర్మ, ఇంద్రనీల్, మీసాల లక్ష్మణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మహిధర్, రాజశేఖర్ నిర్మించారు. శంబాల అనే ఓ వెయ్యేళ్ల చరిత్ర కలిగిన గ్రామం చుట్టూ తిరిగే కథ ఇది. 1980వ దశకంలో ఆకాశం నుంచి పడిన ఒక వింత ఉల్క ఆ గ్రామంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆ ఉల్కను స్థానికులు 'బండ భూతం' అని పిలుచుకుంటారు. అది పడిన నాటి నుండి ఆ ఊరిలో ఊహించని వింత ఘటనలు జరుగుతుంటాయి. పాలకు బదులు రక్తం రావడం, వరుస హత్యలు, ఆత్మహత్యలతో గ్రామ ప్రజలు వణికిపోతుంటారు. ఈ రహస్యాన్ని ఛేదించేందుకు ప్రభుత్వం తరపున విక్రమ్ (ఆది సాయికుమార్) రంగంలోకి దిగుతాడు. అసలు ఆ ఉల్క వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? గ్రామ దేవత చరిత్రకు, ఈ ఘటనలకు సంబంధం ఏంటి? దేవి (అర్చన ఐయ్యర్) పాత్ర ఈ కథను ఏ మలుపు తిప్పింది? చివరకు విక్రమ్ ఆ ఊరిని ఎలా కాపాడాడు? అన్నదే ఈ సినిమా కథ. దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రంతో తన కథా బలమేంటో నిరూపించుకున్నారు. . ప్రేక్షకుడిని శంబాల అనే ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లి, అక్కడి పాత్రలతో పాటు ప్రయాణం చేయించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యారు.  వెన్నులో వణుకు పుట్టించే అనుభూతి సినిమా ప్రారంభం నుంచే శంబాల గ్రామం యొక్క వెయ్యేళ్ల చరిత్ర, అక్కడి వింత పరిస్థితులను పరిచయం చేస్తూ దర్శకుడు ఉత్కంఠను పెంచారు. ఒక్కో ఘటన బయటపడుతుంటే సీటులో కూర్చున్న ప్రేక్షకుడికి వెన్నులో వణుకు పుడుతుంది. ముఖ్యంగా ప్రీ-ఇంటర్వెల్ నుంచి ఇంటర్వెల్ కార్డ్ పడే వరకు ప్రతి సీన్ ఊపిరి బిగపట్టుకుని చూసేలా ఉంటుంది. ఆ అదిరిపోయే ఇంటర్వెల్ బ్లాక్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేస్తుంది.

ఫస్ట్ హాఫ్‌లో రవి వర్మ, మీసాల లక్ష్మణ్ తమ నటనతో భయపెడితే.. సెకండాఫ్‌లో ఇంద్రనీల్ సీన్లు ప్రేక్షకులను థ్రిల్‌కు గురి చేస్తాయి. సినిమాలో కావాల్సినన్ని 'హై మూమెంట్స్'ను దర్శకుడు పక్కాగా ప్లాన్ చేసుకున్నారు. ÷-లక్లైమాక్స్ వరకు కథ గాడి తప్పకుండా నడిపించడంలో యుగంధర్ తన ప్రతిభను చాటుకున్నారు. తన రెగ్యులర్ లవర్ బాయ్ లేదా మాస్ ఇమేజ్‌ని పక్కన పెట్టి, ఇందులో చాలా సీరియస్ మరియు ఇంటెన్స్ రోల్‌లో కనిపించారు. సెటిల్డ్ పర్ఫార్మెన్స్‌తో సినిమాను తన భుజాన మోశారు.

# బైరాన్‌పల్లి పోరాటానికి తెర రూపం

## ఆకట్టుకునేలా ఛాంపియన్ స్టోరీ

ఈ ఏడాది చివరి వారంలో అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రాల్లో 'ఛాంపియన్' కూడా ఒకటి. రోషన్ హీరోగా నటించిన ఈ సినిమాని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. 'మహానటి', 'సీతారామం' లాంటి విజయాల తర్వాత స్వప్న దత్ నిర్మించారు. చిత్రంలోని పాటలు బాగా పాపులర్ కావడంతో సినిమాపై సర్వత్రా ఆసక్తి న ఎలకొంది. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లిలాంటి కొన్ని ఊళ్లు మాత్రం నిజాంకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్నాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా సరే 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. దానికోసం తను ముందుగా విదేశాల నుంచి వచ్చిన కొన్ని ఆయుధాల్ని అక్రమంగా హైదరాబాద్ నుంచి బీదర్‌కు చేర్చాల్సి ఉంటుంది. మరి ఆ పని పూర్తి చేసి.. ఇంగ్లాండ్ వెళ్లాలనుకున్న మైఖేల్ దారి తప్పి బైరాన్‌పల్లికి వెళ్లడానికి కారణమేంటి?యుద్ధమంటే నచ్చని అతను ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? ఈ కథలో రాజిరెడ్డి (నందమూరి కల్యాణ్ చక్రవర్తి), తాళ్లపూడి చంద్రకళ (అనస్వర రాజన్), సుందరయ్య (మురళీ శర్మ) తదితరుల పాత్రలకున్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచి.. వీరోచితంగా పోరాడిన ఘనత, చరిత్ర బైరాన్‌పల్లి సొంతం. అప్పట్లో ఆ ఊరి వాసులు సాగించిన స్ఫూర్తిదాయక పోరాటాన్ని.. ప్రాణత్యాగాలను ఈ 'ఛాంపియన్'తో ఉద్వేగభరితంగా  మనసులకు హత్తుకునేలా తెరపై చూపించారు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. నిజానికిది తెలిసిన కథైనప్పటికీ.. దాన్ని ఓ ఆటగాడి కోణం నుంచి నడిపిన విధానం.. అందులో ఓ స్వచ్ఛమైన ప్రేమకథను అల్లుకున్న తీరు.. ఆఖరికి వీళ్ల ప్రయాణాన్ని ఎంతో సహజంగా పోరు బాట వైపు నడిపించిన విధానం సినిమాకి కొత్తదనాన్ని ఇచ్చాయి. ఇది  విప్లవం, పోరాటం నేపథ్యాలతో ముడిపడినా ఆద్యంతం మంచి భావోద్వేగాలతో నిండిన డ్రామాలా ముందుకు సాగడానికి దర్శకుడు ఎంచుకున్న ఈ పంథానే ప్రధాన కారణం. సర్దార్ వల్లభభాయ్ పటేల్.. హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసేందుకు చేసే ప్రయత్నాలతో సినిమా ఆసక్తికరంగా మొదలవుతుంది. ఆ వెంటనే నిజాం నిరంకుశ పాలనను.. రజాకార్ల దౌర్జన్యాల్ని కళ్లకు కట్టారు. హీరో బైరాన్‌పల్లికి వచ్చాక కథ అక్కడక్కడే తిరుగుతున్న అనుభూతి కలిగినా.. ఆ ఊళ్లోని పాత్రలు.. ముఖ్యంగా తాళ్లపూడి చంద్రకళగా కథానాయిక చేసే అల్లరి అన్నీ ఆకట్టుకుంటాయి. ఎప్పుడైతే బైరాన్‌పల్లిపై రజాకార్ల దాడి జరుగుతుందో.. సరిగ్గా అప్పుడే కథానాయకుడి పాత్రలోని హీరోయిజం బయటకొస్తుంది. తను ఆ ఊరి పోరాటంలో భాగమవ్వడం.. మరోవైపు రజాకార్లకు తను శత్రువుగా మారడం.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలతో ద్వితీయార్ధంపై అంచనాలు రెట్టింపవు తాయి.హీరో తండ్రి నేపథ్యాన్ని సుభాష్ చంద్రబోస్‌తో ముడిపెట్టిన తీరు ప్రేక్షకులకు మంచి కిక్ ఇస్తుంది. ఇక దాదాపు 20నిమిషాలకు పైగా సాగే పతాక పోరు.. అందులో రజాకార్లపై బైరాన్‌పల్లి వాసులు చేసే వీరోచిత పోరాటం ఆద్యంతం ఉద్విగ్నభరితం, రోమాంచితమే. క్లైమాక్స్‌లో కాస్త సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నా.. సినిమాని ముగించిన తీరు హృదయాల్ని బరువెక్కిస్తుంది.మైఖేల్ సి విలియమ్స్ పాత్రలో రోషన్ సహజంగా ఒదిగిపోయాడు. లుక్స్ పరంగా.. నటన పరంగా చాలా కొత్తగా కనిపించాడు. తెలంగాణ యాసను చాలా చక్కగా పట్టుకున్నాడు. యాక్షన్ ఘట్టాల కోసం తను పడిన కష్టం.. అలాగే డ్యాన్సుల్లో తను చూపించిన ఈజ్ తెరపై కనిపిస్తుంది. తాళ్లపూడి చంద్రకళగా అనస్వర నటనా ప్రాధాన్యమున్న పాత్రలో మెరిసింది. రోషన్‌తో ఆమె కెమిస్ట్రీ బాగుంది. రాజిరెడ్డి పాత్రకు నందమూరి కల్యాణ్ చక్రవర్తి పాత్ర నిండుదనాన్ని అద్దింది. సుందరయ్యగా మురళీశర్మ ఆకట్టుకుంటారు. రచ్చరవి, మురళీధర్ గౌడ్, బలగం సంజయ్, అర్చన.. ఇలా తెరపై కనిపించిన పాత్ర ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోయేలా ఉంటుంది. ఒక్క సినిమాలో ఇన్ని పాత్రల్ని గుర్తుండిపోయేలా మలచడం మామూలు విషయం కాదు. తెలిసిన కథను దర్శకుడు ప్రదీప్ అద్భుతమైన డ్రామాతో అందరికీ హత్తుకునేలా చూపించగలిగారు. టెక్నికల్‌గా ఇది చాలా బలమైన సినిమా. మిక్కీ జే మేయర్ సంగీతం, నేపథ్య సంగీతం, తోటతరణి ఆర్ట్ వర్క్, మదీ విజువల్స్ ప్రతిదీ దర్శకుడు ఊహకు అద్భుతంగా ప్రాణం పోశాయి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.  PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net  Mobile No. **98660 19778, 89789 60131**

# కర్ణాటక ప్రమాదంపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించాలని ఆదేశం

**అమరావతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**



కర్ణాటక-రాష్ట్ర సరిహద్దులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో మంటలు చెలరేగి 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే వైద్య సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు. సరిహద్దులోని అనంతపురం జిల్లా ఆసుపత్రుల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా అధికారులకు సూచించారు.

# గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విడుదల




**అమరావతి, డిసెంబర్ 25:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చప్పింది. గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు విడుదల చేసింది ప్రభుత్వం. దీనిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పుడు తాజాగా 2025-26 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. దీని ద్వారా 59,297 మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పక్రియ ద్వారా గిరిజన విద్యార్థుల విద్య నిలకడగా, సానుకూలంగా, సంతృప్తికరంగా, భయం లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.

# శంషాబాద్‌లో బాంబు కలకలం

### ఫ్లైనాస్ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్
### విమానంలో 5 ఆర్డీఎక్స్ బాంబులు ఉన్నాయంటూ మెయిల్
### అప్రమత్తమైన అధికారులు.. ప్రయాణికుల తరలింపు
### బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు



**శంషాబాద్, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో గురువారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సౌదీ అరేబియాకు చెందిన 'ఫ్లైనాస్' విమానంలో బాంబులు ఉన్నాయంటూ వచ్చిన బెదిరింపు మెయిల్ అధికారులను పరుగులు పెట్టించింది. విమానంలో ఏకంగా 5 ఆర్డీఎక్స్ బాంబులు అమర్చినట్లు ఆ మెయిల్‌లో పేర్కొనడంతో భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా విమానాన్ని అత్యవసరంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ చేయించారు. విమానం దిగగానే ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు పంపి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగి విమానంలో అణువణువూ తనిఖీ చేస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్ పరిసరాలను భద్రతా వలయంలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు కాస్త ఆందోళనకు గురయ్యారు. తనిఖీల నేపథ్యంలో విమానాశ్రయంలోని ఇతర విమానాల రాకపోకలపై కూడా స్వల్ప ప్రభావం పడింది. తనిఖీలు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారులు తెలిపారు.

# టీడీపీకి తొత్తులుగా పోలీసులు

### మంత్రి పీఏ వేధింపులపై చర్యలేవీ
### వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**విశాఖపట్నం,డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

రాష్ట్రంలో అధికార టీడీపీకి ఏపీ పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తు న్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. మంత్రి సంధ్యా రాణి పీఏ సతీష్.. మహిళలను లైంగికంగా వేధించడం నిజం కాదా? అని ప్రశ్నించారు.ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మీడియాతో మాట్లాడుతూ..'మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ వ్యవహారంలో బాధితురాలిపై తిరిగి కేసు పెట్టారు.. మంత్రి డైరెక్షన్‌లోనే ఆమెపై కేసు నమోదు చేశారు. అధికారం చేతిలో ఉంది కదా అని మంత్రి, సతీష్ ఇలా వ్యవహరిస్తున్నారు. ఒక మహిళను, మరొక మహిళా మంత్రి ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం. టీడీపీ తొత్తుల్లాగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. మంత్రి పీఏ మహిళలను లైంగికంగా వేధించడం నిజం కాదా అని ప్రశ్నించారు. బాధితురాలి దగ్గర సతీష్ డబ్బులు తీసుకోవడం నిజం కాదా?. ఇప్పటికైనా సతీష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ ఘటన పట్ల సీఎం చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి. మహిళలకు అన్యాయం జరిగితే తాట తీస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు?. ఇంతా జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదు?. హోం మంత్రిగా అనిత విఫలమయ్యారు' అని ఘాటు విమర్శలు చేశారు.

# వైద్యారోగ్య రంగంలో 'పీపీపీ'కి బంపర్ ఆఫర్

- ప్రాజెక్టు వ్యయంలో 80 శాతం నిధులు కేంద్రం నుంచే..
- పైలట్ ప్రాజెక్టులకు భారీ ఊతం..
- మూడేళ్ల ప్లాన్ రెడీ చేయండి
- మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కేంద్ర మంత్రి నడ్డా లేఖ
- 10 మెడికల్ కాలేజీలకు సహకరించండి: సత్యకుమార్ విజ్ఞప్తి



**అమరావతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని విరివిగా వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం సూచించింది. ఈ విధానంలో చేపట్టే ప్రాజెక్టులకు భారీగా ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు గురువారం ఒక వివరణాత్మక లేఖ రాశారు. వైద్య కళాశాలల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చేపట్టే పీపీపీ ప్రాజెక్టులకు 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' కింద మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 60 శాతం వరకు సాయం అందుతుందని నడ్డా తెలిపారు. ఇందులో కేంద్రం, రాష్ట్రం చెరి సగం భరిస్తాయి. అయితే, పైలట్ ప్రాజెక్టులకైతే మొత్తం ఖర్చులో ఏకంగా 80 శాతం నిధులు, మొదటి ఐదేళ్ల నిర్వహణ వ్యయంలో 50 శాతం నిధులను కింద అందిస్తామని బంపర్ ఆఫర్ ప్రకటించారు.

### పీపీపీతో 7 రకాల ప్రయోజనాలు

పీపీపీ విధానం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులతో మౌలిక వసతులు పెరుగుతాయని, సేవల నాణ్యత మెరుగుపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా రిస్క్‌ను పంచుకోవడం, జవాబుదారీతనం, పారదర్శకత, అధునాతన సాంకేతికత, వేగవంతమైన సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల్లో 919 డయాలసిస్ సెంటర్లు పీపీపీ పద్ధతిలో విజయవంతంగా నడుస్తున్నాయని గుర్తుచేశారు.

### ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి

రాబోయే మూడేళ్లలో చేపట్టబోయే ప్రాజెక్టుల కోసం వెంటనే ప్రణాళికలు రూపొందించాలని కేంద్రం సూచించింది. మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల ఆధునీకరణ, టెలీరేడియాలజీ వంటి సేవల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకునేందుకు రాష్ట్రంలో ఒక 'ప్రత్యేక పీపీపీ సెల్'ను ఏర్పాటు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సూచించారు.

### పది కాలేజీలకు సహకరించండి

సత్యకుమార్ కేంద్ర మంత్రి లేఖపై రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీపీపీని ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకున్న చొరవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించిందని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని కోరుతూ కేంద్ర మంత్రికి లేఖ రాశారు.

# ఆదర్శ రాజకీయవేత్త అటల్‌జీ

- వాజ్‌పేయ్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం
- విగ్రహావిష్కరణ సభలో బీజేపీ అధ్యక్షుడు మాధవ్



**అమరావతి, డిసెంబరు 25:** దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి ఆహార్యం, రూపం, గొప్ప వ్యక్తిత్వం, అన్నీ ఆదర్శప్రాయమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. 1942లో స్వతంత్ర సేనానిగా ఆయన ప్రయాణం మొదలైందని ప్రస్తావించారు. దేశంలో కొత్త రాజకీయ సాంస్కృతిక చైతన్యం తేవాలని వాజ్‌పేయి పని చేశారని పేర్కొన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీతో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం పోరాటాలు చేసి వాజ్‌పేయి జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. పార్లమెంట్‌లో అడుగుపెట్టి తొలి ప్రసంగంలోనే అందరినీ ఆకట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభ గురువారం వెంకటపాలెం వద్ద నిర్వహించారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నారాయణ, సత్యకుమార్ యాదవ్, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ ప్రసంగించారు .'వాజ్‌పేయి జయంతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు. ఏపీ రాజధాని అమరావతిని ఆదర్శ రాజధానిగా నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అటువంటి అమరావతిలో వాజ్‌పేయ్ తొలి విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 13 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లు రావడంతో ఈ కార్యక్రమానికి మరింత వన్నెవచ్చింది. చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ ఇద్దరూ నాలుగు సార్లు సీఎంగా ఉండటం విశేషం. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తరలి రావడం ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా మంత్రి నారాయణ సహకరించారు. నేను చిన్ననాటి నుంచి వాజ్‌పేయిను చూసే అదృష్టం కలిగింది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా నేడు ఆయన శతజయంతిని నిర్వహించడం ఆనందం కలిగించిందన్నారు. ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని తెలియజేశాం. ఈ కార్యక్రమాల గురించి చంద్రబాబుకు చెప్పగానే.. సంతోషం వ్యక్తం చేసి.. పూర్తిగా సహకారం అందించారు. కూటమి పార్టీల నేతలంతా భాగస్వామ్యం కావాలని టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణ, యాత్రలకు సహకారం అందించాలని చెప్పిన సీఎం చంద్రబాబుకు నా ధన్యవాదాలు. అమరావతిలో మేమే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రబాబు ఆరోజే మాకు చెప్పారు' అని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్.'మేము వాజ్‌పేయి విగ్రహంతో పాటు, స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరగానే సీఎం అంగీకరించారు. సచివాలయం, అసెంబ్లీకి వెళ్లే ఉద్యోగులు, పాలకులు అందరూ వాజ్‌పేయిను స్మరిస్తూ వెళ్లే విధంగా వెంకటపాలెం కూడలిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. సుపరిపాలన కేంద్రాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరుతున్నాం. రాజకీయాల్లోకి రావాలన్నా, ప్రజాప్రతినిధి కావాలన్నా.. ఈ కేంద్రం ద్వారా విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆనాడు నెహ్రూ కూడా భావి భారత ప్రధానిగా వాజ్‌పేయిను అభివర్ణించారు. ఇందిరా ఎమ్జర్జెన్సీ రోజుల్లో 19 నెలలు జైలులో ఉండి పోరాటం చేశారు. దేశంలో కాంగ్రెస్ యేతర పక్షాలను ఏకం చేసి అధికారంలోకి తీసుకువచ్చారు. దేశంలో మహాత్మాగాంధీ చెప్పిన విధంగా, అంత్యోదయ, సర్వోదయ పేరుతో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నారు' అని పీవీఎన్ మాధవ్ తెలిపారు.'విలువలతో కూడిన రాజకీయాలు చేయాలనే ఐదు అంశాలతో ఈ కమలం గుర్తును ఏర్పాటు చేశారు. రెండు సీట్లే వచ్చినా... నిరాశ పడకుండా వాజ్‌పేయి, అద్వానీ కలిసి అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగారు. 1996లో 160 సీట్లతో బీజేపీ అతి పెద్ద పార్టీగా నిలిచింది. అనేక పార్టీలను కలుపుకుని ప్రధాని అయిన వాజ్‌పేయి13 రోజుల్లో దిగిపోయారు.1998లో ప్రధానిగా ఉన్న సమయంలో ఒక్క ఓటుతో పదవిని వదిలి, విలువలను కాపాడారు. 1999లో పూర్తిస్థాయి ప్రధానిగా దేశం దశ దిశను మార్చారు. అనేక ఆదర్శవంతమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించారు. వాజ్‌పేయి స్ఫూర్తితో మోదీ అద్భుతమైన పాలన చేస్తున్నారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అధికారం కట్టబెట్టారు. ఆ నమ్మకం నిలబెట్టుకునేలా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుంది. అటల్ - మోదీ సుపరిపాల యాత్రను డిసెంబరు 11వ తేదీన ధర్మవరంలో ప్రారంభించి, నేడు ముగింపు సభ చేసుకుంటున్నాం. ఎక్కువగా విగ్రహాలు పెట్టకుండా జిల్లాకు ఒక వాజ్‌పేయి విగ్రహం పెట్టి ఆయన స్ఫూర్తిని ప్రజలకు తెలియజేశాం. వాజ్‌పేయి చూపిన ఆదర్శవంతమైన రాజకీయాల గురించి నేటి తరం, భవిష్యత్ తరాలు తెలుసుకోవాలి. అని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# నరసరావు పేటలో ఒంగోలు ఆంబోతుల బలప్రదర్శన

- ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా



**పల్నాడు,డిసెంబర్ 25:** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో ఒంగోలు జాతి వృషభరాజముల ఎడ్ల అందాలు, బలప్రదర్శన జాతీయ స్థాయి పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయ. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఈ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు అమెరికా వరకు విస్తరించినా మనరాష్ట్రంలో మాత్రం వాటికి ఆదరణ తగ్గడం బాధాకరమని అన్నారు. ఒంగోలు జాతి పశు సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయని చెప్పారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీల వల్ల వాటి పెంపకంపై రైతులకూ ఆసక్తి పెరుగుతుందన్నారు. ఒకప్పుడు పశువుల మేతకు ప్రతి గ్రామంలో పశ్చికబయళ్లు ఉండేవని, ప్రస్తుతం వ్యవసాయ రంగంలో యాంత్రీకీకరణతో పశు గ్రాసం కొరత నేపథ్యంలో ఒంగోలు జాతి పశుపోషణకు రైతులు దూరమవుతున్నారని అన్నారు. ఒంగోలు జాతి పశు సంపదను కాపాడుకోకుంటే భావితరాలు వాటి గురించి పుస్తకాల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో భాగమైన, పశు సంపదను పెంచి పోషించుకోవడం కోసం ఐదురోజుల పాటు ఈ పోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఒంగోలు గిత్తల బల ప్రదర్శనను ప్రజలు ఉత్సాహంగా వీక్షించారు. పాల పళ్ల విభాగంలో 25 జతలు తలపడగా గెలిచిన ఎడ్లజతల యజమానులకు బహుమతులు అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేములపల్లి నర్సయ్య, నాగసరపు సుబ్బరాయ గుప్తా, నరసరావుపేట మండల రైతు ప్రధాన కార్యదర్శి మద్దుకూరి బ్రహ్మయ్య, కడియాల తాండవకృష్ణ, కూరపాటి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# అమరావతిలో మరో కీలక ఘట్టం

- హైకోర్టు పనులు ప్రారంభం
- రాఫ్ట్ ఫౌండేషన్ పనులను ప్రారంభించిన మంత్రి నారాయణ
- 21 లక్షల చదరపు అడుగులు.. 52 కోర్టు హాళ్లు
- 2027 చివరి నాటికి పూర్తి చేస్తాం: మంత్రి



**అమరావతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాజధానిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైకోర్టు భవన నిర్మాణానికి గురువారం రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఐకానిక్ భవనంగా హైకోర్టు ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన 'నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్' ఇచ్చిన డిజైన్‌తో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ప్లస్ 7 అంతస్తులతో ఇది ఒక ఐకానిక్ భవనంగా రూపుదిద్దుకోనుందన్నారు. అమరావతిలో మొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. విస్తీర్ణం: మొత్తం 21 లక్షల చదరపు అడుగులు. సామర్థ్యం: మొత్తం 52 కోర్టు హాళ్లు ఉంటాయి. డిజైన్: 2, 4, 6వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి. 8వ అంతస్తులో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుంది. భవన పటిష్టత కోసం ఏకంగా 45,000 టన్నుల స్టీల్‌ను వాడుతున్నారు. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 2027 చివరి నాటికి హైకోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్లే అమరావతి పనులు ఆలస్యమయ్యాయని, ఇప్పుడు ఆటంకాలన్నింటినీ అధిగమించి ముందుకు సాగుతున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సంక్రాంతి నాటికి గుంతలరహితంగా రోడ్లు

- వెంటనే చేపట్టిన పనులు పూర్తిచేయాలి
- రోడ్లు భవనాల శాఖ అధికారులతో మంత్రి జనార్ధన్ రెడ్డి



**అమరావతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

రాష్ట్రంలో రహదారులను సంక్రాంతి 2026 నాటికి గుంతల రహితంగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులకు స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఉమ్మడి కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు జిల్లాల్లోని రోడ్ల ప్రస్తుత పరిస్థితి, జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. 10,880 కి.మీ రహదారులు జనవరి 10లోపు గుంతల మరమ్మతులు.. మూడు జిల్లాల్లో మొత్తం 10,880 కి.మీ పొడవున ఉన్న రహదారులను పూర్తిగా గుంతల రహితంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు.ఇందులో.. రాష్ట్ర రహదారులు.. 3,312 కి.మీ, జిల్లా ప్రధాన రహదారులు 7,575 కి.మీగా ఉన్నాయి.. ఎక్కడైనా కొత్తగా గుంతలు ఏర్పడితే, వాటి మరమ్మతులను 2026 జనవరి 10 లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇక, కాంట్రాక్టర్ బిల్లులు, చెల్లింపులపై కీలక ఆదేశాలు జారీ చేశారు.. రోడ్ల మరమ్మతు పనులు సమయానికి పూర్తి కావడమే కాకుండా, కాంట్రాక్టర్లకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని మంత్రి సూచించారు. అందులో భాగంగా అన్ని పనుల బిల్లులను జనవరి 2026 లోపు అప్‌లోడ్ చేయాలి.. బిల్లుల తయారీ, అప్‌లోడ్ ప్రక్రియలో కాంట్రాక్టర్లకు పూర్తిగా సహకరించాలి.. సకాలంలో చెల్లింపులు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. అధికారులు ఇప్పటికే మంజూరైన 1,775 కి.మీ రహదారి మరమ్మతు పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేస్తామని మంత్రి జనార్ధన్ రెడ్డికి వివరించారు. రోడ్ టెండర్ల కాలపరిమితి ఒక వారం ప్రతిపాదనకు మౌఖిక ఆమోదం.. రాష్ట్ర హైవేలు, రహదారుల పనులకు సంబంధించిన టెండర్ల కాలపరిమితిని ఒక వారంగా నిర్ణయించాలని ఇంజినీర్-ఇన్-చీఫ్ చేసిన ప్రతిపాదనకు మంత్రి మౌఖికంగా ఆమోదం తెలిపారు. జగన్ వ్యాఖ్యల నేపథ్యంలో ఖఖఖ మోడల్ పై చర్చ.. కానీ రోడ్లపై ప్రభుత్వం వెనక్కి తగ్గదు.. మెడికల్ కాలేజీల ఖఖఖ టెండర్లపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో ఖఖఖ పెట్టుబడులపై చర్చకు దారి తీసినా, రోడ్ల మరమ్మతులు / అభివృద్ధి విషయంలో మాత్రం ప్రభుత్వం పూర్తి స్థాయిలో ముందుకే వెళ్తుందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది సంక్రాంతి నాటి స్పందనను గుర్తు చేసిన మంత్రి.. గత సంక్రాంతి సమయంలో పొరుగు రాష్ట్రాల నుంచి ఏపీకి వచ్చిన ప్రజలు, స్థానికులు కూడా రహదారుల మెరుగైన పరిస్థితిపై సంతోషం వ్యక్తం చేశారని మంత్రి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగిందన్నది వాస్తవమేనని పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్వహణ.. సంక్రాంతి అనంతరం వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా రోడ్లను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు బీసీ జనార్దన్ రెడ్డి.. జూన్ 2026లోపు అన్ని అప్‌గ్రేడేషన్ పనులు పూర్తి చేయాలి.. రోడ్ల అభివృద్ధి, అప్‌గ్రేడేషన్, వార్షిక నిర్వహణకు సంబంధించిన మంజూరైన అన్ని పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ కొనసాగు తుందన్న సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పని చేయాలని.. ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని, ప్రజలకు మెరుగైన, సురక్షిత రోడ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

# జగన్ బర్త్ డే రోజు మారణాయుధాలతో హల్‌చల్

- వైకాపా సంస్కృతిని బయటపెట్టిందన్న పల్లా

**అమరావతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసిపి శ్రేణులు వేట కొడవళ్లు వంటి మారణాయుధాలతో ప్రదర్శనలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం శోచనీయమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. మారణాయుధాలు పట్టుకుని బహిరంగంగా ప్రదర్శనలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి చర్యలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, విజన్‌తో రాష్ట్రానికి పెట్టుబడిదారులు, ప్రముఖ కంపెనీలు ఆకర్షితువుతున్నారని తెలిపారు. శాంతి, భద్రత, స్థిరమైన పాలన ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో భాగంగా వైసిపి, జగన్ అనుయాయులు రాష్ట్రాన్ని అశాంతివైపు నెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ హింసాత్మక రాజకీయ సంస్కృతిని తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని చెప్పారు. కత్తులతో జగన్ పుట్టిన రోజు వేడుకలు చేస్తూ వైసిపి నేతలు రెచ్చిపోతున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్సీ పి అశోక్ బాబు మరో సమావేశంలో అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా వైసిపి నాయకులు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.



## జగన్ జన్మదిన వేడుకల్లో అత్యుత్సాహం

**జంతుబలులు చేసిన వారిపై కేసులు నమోదు**

**అనంతపురం, డిసెంబర్ 25:**

జగన్ పుట్టిన రోజు వేడుకలలో అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ కార్యకర్తలు చిక్కుల్లో పడుతున్నారు. జగన్ ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి, రక్తాభిషేకం చేసినవారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అరెస్టులు కొనసాగుతున్నాయి. వేట కొడవళ్లు పట్టుకుని నృత్యాలు చేయడం, మూగ జీవాలను బలి ఇవ్వడం, 'రప్పా.. రప్పా..' అని రెచ్చగొట్టే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడినవారిని పోలీసులు వెతికి పట్టుకుంటున్నారు. మూడో రోజు బుధవారం ధర్మవరం పట్టణంలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేసి, కదిరి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం బెయిల్‌పై వదిలిపెట్టారు. ధర్మవరం మండలం రేగాటిపల్లిలో జగన్ పుట్టిన రోజున తమను భయభ్రాంతులకు గురిచేశారని గ్రామస్థులు రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ సురేష్ రెడ్డి, మరో ఎనిమిది మంది జగన్ ఫ్లెక్సీల వద్ద జంతు బలి ఇచ్చారని, టపాసులు పేల్చి, రప్పారప్పా నరుకుతాం అంటూ కొడవళ్లు చూపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఏపీలో నియంత పాలన

**చంద్రబాబుపై కేసుల కొట్టివేత దుర్మార్గం**

**వైకాపా లీగల్ సెల్ కార్యదర్శి పొన్నవోలు**

**హైదరాబాద్,డిసెంబర్25 (సమయం న్యూస్):**

ఏపీలో నియంత పాలన నడుస్తోందపి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి(లీగల్) పొన్నవోలు సుధాకర్ రెడ్డి అన్నారు. కూటమి పాలనలో వ్యవస్థలు కీలుబోమ్మలుగా మారాయని ఆరోపించారు. చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కేసులు కొట్టివేయించు కుంటున్నారు. చంద్రబాబుపై కొట్టివేసిన కేసులన్నింటిపై ఉన్నత న్యాయస్థానంలో కొట్లాడుతాం అని హెచ్చరించారు.వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబుపై ఉన్న కేసులన్నీ ఒక్క నెలలో ఎలా కొట్టివేశారో అర్థం కావడం లేదు. కేసు పెట్టిన వ్యవస్థలే చంద్రబాబు నీతిమంతుడు అని క్లీన్ చిట్ ఇవ్వడం ఆశ్చర్యంగా ఉంది. చంద్రబాబు తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. సీఐడీ, సిట్ సాక్షాదారాలు లేవని చంద్రబాబుపై ఉన్న కేసులు కొట్టివేశారని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వందల మందిని విచారించి ఆధారాలు సేకరించారు. ఆ ఆధారాలు అన్ని ఏమయ్యాయి?. ఏపీలో దొంగా పోలీసు ఆట నడుస్తుంది.. దొంగలు వారే.. న్యాయ నిర్ణేతలు వారే. కేసులో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయనే కోర్టు చంద్రబాబును జైలులో వేసింది. మరి ఇప్పుడు ఆధారాలు ఏమయ్యాయి?. చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు భవిష్యత్‌లో దోషులుగా నిలబడక తప్పదు. చంద్రబాబుపై కొట్టివేసిన కేసులపై మళ్లీ ఉన్నత న్యాయస్థానాల్లో కొట్లాడుతాం' అని వ్యాఖ్యలు చేశారు.

## అలిపిరి వద్ద భక్తుల కోలాహలం

**టోకెన్ల కోసం ఎగబడ్డ జనం**

**ఎస్ఎస్‌డీ టోకెన్లు పూర్తి కావడంతో దివ్య దర్శనం వైపు పరుగు**

**పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు, టీటీడీ విజిలెన్స్**

**తిరుపతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

వారాంతపు సెలవుల నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. మొదట జారీ చేసే స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్ల కోటా పూర్తవడంతో, భక్తులందరూ ఒక్కసారిగా నడక దారి భక్తులకు ఇచ్చే 'దివ్య దర్శన' టోకెన్ల కోసం ఎగబడ్డారు. దీంతో అక్కడ కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. క్యూ లైన్లను క్రమబద్ధీకరించి, తొక్కిసలాట జరగకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

## మూడు రోజుల పాటు 'శ్రీవాణి' ఆఫ్‌లైన్ టికెట్లు రద్దు

**భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ కీలక నిర్ణయం**

**27, 28, 29 తేదీల్లో టికెట్లు జారీ బంద్**



**తిరుమల/తిరుపతి, డిసెంబర్ 25 (సమయం న్యూస్):**

తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిన నేపథ్యంలో టీటీడీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే మూడు రోజుల పాటు శ్రీవాణి ట్రస్టుకు సంబంధించిన ఆఫ్‌లైన్ దర్శన టికెట్ల జారీని పూర్తిగా రద్దు చేశారు. డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో (శని, ఆది, సోమవారాలు) తిరుమలలోని గోకులం కార్యాలయం వద్ద గానీ, తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలోని కౌంటర్లలో గానీ శ్రీవాణి టికెట్లు జారీ చేయబడవని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం కొండపై నెలకొన్న అనూహ్య రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భక్తులు ఈ మార్పును గమనించి తమ దర్శన ప్రణాళికలు రూపొందించుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## శ్రీశైలం టోల్ గేటు వద్ద మద్యం, మాంసం పట్టివేత

**శ్రీశైలం, డిసెంబర్ 25:** కొంతమంది దుర్మార్గులు పరమ పవిత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్ర పరిధిలో తప్పుడు పనులు చేయడానికి సిద్ధమయ్యారు. భారీగా మాంసం, మద్యాన్ని క్షేత్ర పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు పట్టుకున్నారు. శ్రీశైలం టోల్ గేట్ వద్ద చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రెండు వందల కేజీల మాంసాహారం పట్టుబడింది. చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా పట్టుబడింది. కొందరు స్దానికులు వీటిని క్షేత్ర పరిధిలోకి తీసుకెలుతుండగా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం, మాంసంతో పట్టుబడిన బైకులను సెక్యూరిటీ అధికారులు స్టేషనుకు తరలించారు.

## పిన్నెల్లి సోదకులకు 7 వరకు రిమాండ్ పొడిగింపు

**వర్చువల్‌గా విచారించిన న్యాయమూర్తి**

**పల్నాడు, డిసెంబర్ 25:** జంట హత్యల కేసులో వైసీపీ నేతలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి జనవరి 7 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ వర్చువల్‌గా విచారించారు. అనంతరం వారి రిమాండ్‌ను పొడిగించారు. 025 మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు నిరాకరించింది. దీనిని సవాల్ చేస్తూ.. వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి ముందస్తు బెయిల్‌పై కోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువైపులా వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయేందుకు సుప్రీం కోర్టు రెండు వారాల గడువు విధించింది. డిసెంబర్ 11న చివరి రోజు కావడంతో.. ఆ రోజు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దాంతో వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ రిమాండ్ నేటితో అంటే డిసెంబర్ 25తో ముగియనుంది. దాంతో వారిని వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. దీంతో మరో 14 రోజుల పాటు వారికి కోర్టు రిమాండ్ విధించింది.

## ఏపీ సీఐడీ కీలక పురోగతి

**అంతర్జాతీయ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు**

**1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి**

**అమరావతి,డిసెంబర్25:** అంతర్జాతీయ సైబర్ క్రైమ్ గ్యాంగ్ ముఠా కేసులో ఏపీ సీఐడీ కీలక పురోగతి సాధించింది. కంబోడియా నుంచి సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి 1400 సిమ్ కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ సహకారంతో భారీ క్రైమ్ నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ ఛేదించింది. అయితే, వియత్నాం దేశానికి చెందిన హో హుడే యువకుడిని వెస్ట్ బెంగాల్ లో సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. సైబర్ క్రైమ్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కంబోడియా నుంచి వైజాగ్, వెస్ట్ బెంగాల్, ఒరిస్సా కేంద్రంగా సైబర్ క్రైమ్ నేరాలకు సిమ్ బాక్స్ లు ఆపరేట్ చేస్తున్నారు నేరగాళ్లు. ఇక, సిమ్ బాక్స్ ల ద్వారా సైబర్ క్రైమ్ నేరాలకు పాల్పడుతున్న భారీ నెట్ వర్క్ ను సీఐడీ గుర్తించింది.